

# సందేశము


శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం 1915 సం॥నందు స్థాపించబడి 2015 నాటికి వంద సంవత్సరములు పూర్తి చేసుకొనుట ఆనందదాయకము. ఈ గ్రంథాలయము నందు అరుదైన పురాతన గ్రంథములు లభించుట వలన ఎంతోమందికి విలువైన జ్ఞాన సముపార్జన చేసే అవకాశం కలుగుచున్నది.

కీ॥శే॥ శ్రీ చెలికాని భావనరావు గారు ఈ గ్రంథాలయాభివృద్ధికి ఎంతో కృషి చేసారు "గ్రంథాలయ శతవార్షికోత్సవ ప్రత్యేక సంచిక" ను కమిటీవారు ముద్రించుట ముదావహము.

రాబోయే కాలంలో కూడా పాఠకులు ఈ గ్రంథాలయమును సందర్శించి జ్ఞానాభివృద్ధితో పాటు, గ్రంథాలయాభివృద్ధికి కృషిచేస్తారని అభిలషిస్తూ నా శుభాభినందనలు తెలియజేస్తున్నాను.

**డా॥ ఉమర్‌ఆలీషా, పీఠాధిపతి,**

శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠము.



## గ్రంథాలయ శతవార్షికోత్సవ సందర్భములో

శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం 1915 లో స్థాపించినప్పటినుంచీ పండితులు, కవులు, విద్యావేత్తలు, సాహితీపరులు, విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంచుకుంటూ అనేకమందికి పంచుతూ సామాజికంగాను, వ్యక్తిగతంగాను ఎంతో అభివృద్ధి సాధించి, ప్రపంచవ్యాప్త ప్రఖ్యాతి పొందారు. ఆంధ్రభాషకు వన్నె తెచ్చిన శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు పురాతన తాళపత్ర గ్రంథములు, ప్రఖ్యాతి పొందిన రచనలు, పరిశోధకులకు ఉపకరించు సమాచారముతో కూడిన అనేక పుస్తక సంపదతో విరాజిల్లుతూ వంద సంవత్సరాలు పూర్తి చేసుకొంటున్న ఆధునిక దేవాలయం మన గ్రంథాలయం.

నా చిన్నతనంలో సాయంత్రంవేళ ఎన్నో గంటలు ఈ గ్రంథాలయ ఆవరణలో చదువుకోవడం మరచిపోలేని ఘట్టం. అటువంటి గ్రంథాలయ పాత భవనం శిథిలమయిపోయి పడిపోతున్న తరుణంలో గ్రంథాలయం కూడా ఒక దేవాలయంగా భావించి గ్రంథాలయానికి శాశ్వత భవనం సొంత నిధులతో నిర్మించి ది. 21-9-2001 తేదీని పిఠాపురం ప్రజలకు అంకిత మివ్వడమైనది. గ్రంథాలయ శాశ్వత నిర్వహణ నిమిత్తం దుకాణాల సముదాయం కూడా నిర్మించి వాటి అద్దెలకు ఆదాయము ద్వారా నిరాటంకముగా జరుగుటకు ఏర్పాటు చేయడమైనది.

ప్రస్తుతం గ్రంథాలయం నూరు వసంతాలు పూర్తి చేసుకొని శతవార్షికోత్సవాలు జరుపుకుంటున్న శుభ తరుణంలో నేను గ్రంథాలయ అధ్యక్షునిగా, కార్యవర్గసభ్యుల సహకారంతో గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాము. భావితరాలకు గ్రంథాలయ సంపదను అందించే విధంగా మీయొక్క సహాయ సహకారాలు అందించగలరని ఆశిస్తూ శతవార్షికోత్సవ శుభాకాంక్షలతో....

**బాదం మాధవరావు**
అధ్యక్షులు

# గ్రంథాలయ శతవార్షికోత్సవ సందర్భములో ప్రచురించిన వ్యాసము

**సంకలనము : మునగాల భరతుడు బి.ఎ., గ్రంథాలయ ఉపాధ్యక్షులు**



__గ్రంథాలయ చరిత్ర__ : గ్రంథాలయంకు మొదట 37 సంవత్సరములు స్థానిక దామెర సీతారామస్వామిగారి మేడపై ఆశ్రయం కల్పించినారు. తరువాత గ్రంథాలయం పేరుమీద ది. 6-11-1947 తేదీన ప్రస్తుతమున్న స్థలం య. 28-06 సెంట్లును రూ. 1530/-లు ఖరీదుతో రిజిస్ట్రేషన్ చేయించడమైనది. పాతభవనం శిథిలమైనందున 2001 సం॥రంలో దాత బాదం మాధవరావుగారు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయంతో నూతన భవనం నిర్మించి ప్రజలకు అంకితం చేసినారు. మరియు గ్రంథాలయం నడుపుటకు నూతన షాపుల నిర్మాణంలో ఆర్థిక సహాయం చేశారు. 2001 సం॥రంలో వచ్చిన కో-ఆపరేటివ్ యాక్ట్ నెం. 35 ప్రకారం గ్రంథాలయంను ది. 17-7-2009వ తేదీన రిజిస్ట్రేషన్ చేయడమైనది. రి.నెం. 465/2009 బైలాస్ ప్రకారం ఎన్నికైన కార్యవర్గం మాత్రమే గ్రంథాలయం నడుపుటకు అర్హులు. ప్రతీ సంవత్సరం మార్చి నెలలో సర్వసభ్య సమావేశము ఏర్పాటు చేసి జమాఖర్చులు ఆమోదింప చేసికొని రెన్యువల్ నిమిత్తం జిల్లా రిజిస్ట్రారు వార్కి పంపవలసియుండును. సదరు యాక్టులోని సెక్షన్ 24, 25 ప్రకారం గ్రంథాలయ ఆస్తులు అమ్ముటకు ఎవరికీ అధికారం లేదు. గ్రంథాలయంలో సుమారు 20,000 గ్రంథాలు, పాఠకులకు అందుబాటులో నున్నవి. గ్రంథాలయంకు వచ్చు పత్రికలు ఈనాడు, సాక్షి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ప్రజాశక్తి, వార్త, ఆంధ్రభూమి, విశాలాంధ్ర, విజయభాను, విజన్, ఆంగ్లపత్రికలు : దక్కన్ క్రానికల్, దిహిందూ, మాసపత్రికలు : సప్తగిరి, రామకృష్ణప్రభ, గ్రంథాలయ సర్వస్వం, వండర్ వరల్డు, ఆయుర్వేదం. ప్రతీరోజు సుమారు వందమంది పాఠకులు గ్రంథాలయమును సందర్శించుచున్నారు. సభ్యత్వ రుసుం సంవత్సరమునకు రూ. 75/-లు, జీవిత సభ్యత్వం రూ. 1,000/- లు, సభ్యులకు 2 పుస్తకములు ఇంటికి తీసుకొని వెళ్ళవచ్చును. రిఫరెన్సు పుస్తకములు గ్రంథాలయంలోనే చదువవచ్చును. ఎవరైనను గ్రంథాలయంనకు పుస్తకములు బహూకరించవచ్చును. అట్టివార్కి ప్రశంసాపత్రం ఇవ్వబడును. గ్రంథాలయం తెరచు వేళలు : ఉ॥ 9 గం॥ల నుండి 12 గం॥ల వరకు సా॥ 5 గం॥ల నుండి 8 గం॥ల వరకు బుధవారం శలవు. రసీదు పుస్తకం లైబ్రేరియన్ దగ్గర ఉన్నది. సభ్యత్వ రుసుం చెల్లించిన వెంటనే రశీదు పొందవచ్చును. గ్రంథాలయంకు నెలకు అద్దెల రూపేణా రూ. 14,000/-లు ఆదాయము వచ్చుచున్నది. గ్రంథాలయం 1915 సం॥లో ప్రారంభమై 2015 నాటికి వంద సంవత్సరములు పూర్తి చేసుకుని శతవార్షికోత్సవం జరుపుకుంటున్న శుభతరుణంలో గ్రంథాలయ సభ్యులకు, పాఠాకులకు, అభిమానులకు, విరాళాలు యిచ్చిన దాతలకు శుభాభివందనములు. గ్రంథాలయ సంపదను కాపాడుతూ భావితరాలకు అందించడానికి నిరంతరం శ్రమించిన కీర్తిశేషులు చెలికాని భావనరావుగారికి కూడా వంద సంవత్సరములు పూర్తి కావడం వలన వారి శతజయంతి కూడా ది. 11-8-2015 తేదీని జరుపుటకు నిర్ణయించబడినది.

2012 సం॥రంలో గ్రంథాలయం పై అంతస్తు స్వర్గీయ చెలికాని భావనరావు సభాసదన్‌ను దాతల విరాళములతో నిర్మించడమైనది. ప్రజోపకార్యక్రమములకు ఉచితంగా యిచ్చుటకు నిర్ణయించడమైనది. లైటింగ్, మైక్, సౌండ్ సిస్టమ్, 170 కుర్చీలు ఏర్పాటు చేయడమైనది. డాక్టర్ వేదాంతం ఆనందకుమార్‌గారు వారి మాతామహులు స్వర్గీయ ఓలేటి సీతారామశాస్త్రిగారి పేరుపై రూ. 40,000/–లతో నీటి సరఫరా ఏర్పాటు చేసినారు. పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌గారు వారి విరాళము ఒక లక్ష రూపాయలతో వారి పేరుమీద కళావేదిక నిర్మించడమైనది. డాక్టర్ వేదాంతం ఆనంద కుమార్‌గారు దాతగా గ్రంథాలయం దక్షిణం వైపు గోడ గ్రంథాలయ కమిటీ తీర్మానము ప్రకారం ఎత్తు చేసినారు. వారికి కృతజ్ఞతలు. గ్రంథాలయంలో డాక్టర్ ఆవంత్స సోమసుందర్ సాహితీ భవన్, రూ. 45,000/–లతో నిర్మించడమైనది. దీని నిమిత్తం వారి కుమారుడు విజయశాతకర్ణి రూ. 35,000/–లు విరాళము యిచ్చినారు. 1994 సం॥లో స్వర్గీయ డాక్టర్ పంతం రంగారావుగారు బయట సభలు జరుపుకొనుటకు వీలుగా స్టేజిని నిర్మాణము చేసినారు.

**గ్రంథాలయముకు వస్తు రూపేణా విరాళమిచ్చిన దాతలు :** పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషాగారు సభాసదన్‌కు లైటింగ్, సౌండ్ సిస్టమ్, ఇన్వర్టర్ బహూకరించినారు. దాతలు 170 కుర్చీలు, ఫ్యానులు బహూకరించినారు. కలియుగ భీముడు కోడిరామమూర్తిగారు 1917 సం॥లో గ్రంథాలయమును సందర్శించి రూ. 100/–లు కానుకగా ఇచ్చినారు. దానితో 4 టేకు బీరువాలు కొనబడినవి. 1940 సం॥లో లక్ష్మీనరసాపురం సంస్థానాధిపతులు రామయ్యమ్మగారు 4 టేకు బీరువాలు, విలువైన పుస్తకములు బహూకరించినారు. గోటేటి జోగిరాజు పంతులుగారు, సత్యవోలు సూర్యప్రకాశరావుగారు, వేపూరి వేణుగోపాలదాసుగారు టేకు బీరువాలు గ్రంథాలయముకు బహూకరించినారు. ఇటీవల కంద్రెడ్డి మాధవరావుగారు 12 అరలు గల టేకు బీరువా, గొరకపూడి చిన్నయ్యదొర, సామర్లకోటవారు 4 సిమెంట్ బెంచీలు, స్థానిక పురపాలక కౌన్సిలర్ శ్రీమతి వై.సౌజన్యగారు 6 నీల్‌కమల్ కుర్చీలు బహూకరించినారు. పన్నాల సుబ్రహ్మణ్య భట్టుగారు రూ. 3000/–లు జీవితచందా చెల్లించి గ్రంథాలయ సర్వస్వం మాసపత్రిక గ్రంథాలయముకు బహుకరించినారు.

**పుస్తకములు బహుకరించిన దాతలు :** ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా 31 వాల్యూములు డాక్టర్ రావు వి.బి.జె చెలికాని హైదరాబాద్ వారు బహూకరించినారు. మరియు జిల్లా యూత్ కో-ఆర్డినేటర్(రిటైర్డ్) పి.జి.నాయుడుగారు –70 పుస్తకములు, దువ్వూరి సాయిబాబాగారు పోతన భాగవతం 5 ప్రతులు మంత్రాల శ్రీనాధంగారు అష్టాదశ పురణాలు, రాయవరపు సీతాలక్ష్మిగారు విలువైన గ్రంథములు బహూకరించిరి.

**గ్రంథాలయమందు విలువైన పుస్తకములు :**సూర్యరాయాంధ్ర నిఘంటువు 8 వాల్యూములు, శబ్దరత్నాకరము, పదబందపారిజాతము 2 వాల్యూములు, భారత రాజ్యాంగవ్యవస్థ, న్యాయవ్యవస్థ, ఆవుల సాంబశివరావుగారి రచన 3 వాల్యూములు.

విద్యార్థుల పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకములన్నియు ఒక బీరువాలో భద్రపరచి వారికి చదువుకొనుటకు వేరే గది ఏర్పాటు చేయడమైనది. ఇటీవల రూ. 5000/–లు గ్రంథాలయ సొమ్ముతో కొత్త పుస్తకములు కొనడమైనది.

ఇటీవల గ్రంథాలయంలోనికి తాళపత్ర గ్రంథములు కావ్యనాటిక, అలంకారాలు, విష్ణుహోమం, పరాయితం ఉదకశాంతి, అష్టమరజితములు, నక్షత్రయిష్ఠ, సేకరించి పురావస్తు శాఖవారి సహకారంతో రసాయన ప్రక్రియ ద్వారా శుభ్రపరచి దుడ్డు కుక్కుటేశ్వరరావు, వెంకటలక్ష్మి దంపతుల కానుకగా యిచ్చిన గాజు పెట్టెలో భద్రపరచడమైనది.

1977లో గ్రంథాలయ వజ్రోత్సవం నిర్వహింపబడినది. ఈ సందర్భముగా కళాప్రపూర్ణ పాతూరి నాగభూషణంగారు యం.ఆర్.అప్పారావుగారు, పిఠాపురం యువరాజా గంగాధర రామారావుగారు, డా॥ సి.నారాయణరెడ్డిగారు, ద్విభాష్యం అప్పలాచార్యులుగారు, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు, వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగార్లకు యీ సభలో సన్మానం చేయుట జరిగినది.

**పిఠాపురంనకు కీర్తినిచ్చిన కవులు, సంగీత విద్వాంసులు, కళాకారులు కవులు :** సర్వశ్రీ దేవులపల్లికృష్ణ శాస్త్రి, పానుగంటి లక్ష్మీనరసింహరావు, మొక్కపాటి నరసింహమూర్తి, వెంకట పార్వతీశ కవులు, బాలాంతరపు రజనీకాంతారావు, పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి, దాసరి లక్ష్మణకవి, పన్నాల భట్టుశర్మ, వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి, ఉమర్ ఆలీషా, ఆవంత్స సోమసుందర్.

**సంగీత విద్వాంసులు :** నేదునూరి కృష్ణమూర్తి, తామరాడ సంగమేశ్వరశాస్త్రి, రేగిళ్ళ సుబ్బారావు(ఈలపాట), వీణ చిట్టిబాబు, పిడేలు వేమనదొరగారు, బాదం అప్పారావుగుప్త(హరికథ) మునగాల నీలాద్రిరావు (నాటకరంగం) పెండ్యాల సత్యభామ(భామాకలాపం)

**సినీకళాకారులు :** రామశర్మ, హరనాథ్. నేపథ్యగాయకులు : పాతర్లగడ్డ నాగేశ్వరరావు అంతర్జాతీయంగా పేరున్న చదరంగం ఆటగాడు స్వర్గీయ గొల్లకోట దీక్షితులుగారు మన పిఠాపురం వాస్తవ్యుడు.

**ఇదివరలో గ్రంథాలయ అద్యక్షులు :** డా. తనికెళ్ళ సత్యనారాయణగారు , చెలికాని భావనరావుగారు, డా. కాదులూరి వెంకటరావుగారు ప్రస్తుతం బాదం మాధవరావుగారు

**ఇదివరలో పనిచేసిన లైబ్రేరియన్లు :** అల్లంరాజు రంగనాయకులు, కాకర్ల వీరరాఘవులు, పెండ్యాల శ్రీరామమూర్తి, వేణుం శ్రీనివాసరావు, ప్రస్తుతం మల్యాల శేష శ్రీనివాసరావు.

**ప్రస్తుత కార్యవర్గం :** అధ్యక్షులు : బాదం మాధవరావు

ఉపాధ్యక్షులు : మునగాల భరతుడు, కొత్తెం సుబ్బారావు

కార్యదర్శి : కొండేపూడి శంకరరావు, సంయుక్త కార్యదర్శి : రాయవరపు సుబ్బారావు, కోశాధికారి : రెడ్డెం శేషారావు, సభ్యులు : శ్రీమతి పి.ఎన్ వసంత, రావుల అయ్యన్న, సయ్యద్ మొహిద్దీన్, పెదపాటి పెదనాయన, కండేపల్లి వెంకటరమణ, బొర్రా నాగభూషణం. గ్రంథాలయం యీనాటి ఉచ్ఛస్థితికి కారకులైన దాతలందరికి పేరుపేరునా, కార్యవర్గం తరపున కృతజ్ఞతాభివందనములు.

## గ్రంథాలయ నిర్మాణంలో విరాళములు ఇచ్చిన దాతల వివరములు

| | | |
|---|---|---|
| 1. | సర్వశ్రీ బాదం మాధవరావు | 6,00,000-00 |
| 2. | ,, డా॥ ఆవంత్స సోమసుందర్ | 1,00,000-00 |
| 3. | ,, కాదులూరి వెంకట్రావురెడ్డి | 1,00,000-00 |
| 4. | ,, భావనరావుగారి కుటుంబ సభ్యులు | 1,00,000-00 |
| 5. | ,, డా॥ గవరసాన సత్యనారాయణ | 40,000-00 |
| 6. | ,, డా॥ వేదాంతం ఆనందకుమార్ | 40,000-00 |
| 7. | ,, ఆవంత్స విజయ శాతకర్ణి | 35,000-00 |
| 8. | ,, డా॥ ఓలేటి భానుమతి | 25,000-00 |
| 9. | ,, డా॥ పంతం రాధేష్ | 25,000-00 |
| 10. | ,, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ | 15,000-00 |
| 11. | ,, చెరుకుపల్లి రామనరసింహం | 12,800-00 |
| 12. | ,, గుండ్ర వెంకటరమణ | 10,000-00 |
| 13. | ,, రాయవరపు వెంకట సుబ్బారావు | 10,000-00 |
| 14. | ,, చెలికాని సూర్యారావు | 10,000-00 |
| 15. | ,, ఇంద్రగంటి ప్రసాద్ (దుబాయ్) | 10,000-00 |
| 16. | శ్రీ కొత్తెం సుబ్బారావు | 6,600-00 |
| 17. | శ్రీ మునగాల భరతుడు | 6,000-00 |
| 18. | శ్రీ వడిశెట్టి సత్యనారాయణరెడ్డి | 5,100-00 |
| 19. | శ్రీ డా॥ యస్.యస్.ఆర్.మూర్తి | 5,000-00 |
| 20. | శ్రీ పత్రి రామకృష్ణ | 5,000-00 |
| 21. | డా॥ ఉమర్ఆలీషా (పుస్తకములు కొనుగోలు) | 5000-00 |
| 22. | శ్రీ పంతం వెంకటరమణ | 5,000-00 |
| 23. | శ్రీ తీడ సూర్యనారాయణ | 5,000-00 |
| 24. | శ్రీ ఆలూరి గోపాలకృష్ణ | 5,000-00 |
| 25. | శ్రీ బొజ్జా బుచ్చిరాజు | 4,000-00 |
| 26. | శ్రీ చిల్లరిగె రవికుమార్ | 3,000-00 |
| 27. | శ్రీ బారుకుల ముసలయ్య | 2,750-00 |
| 28. | శ్రీమతి పి.ఎన్.వసంత, శ్రీ ఆదర్శ విద్యాలయ | 2,500-00 |
| 29. | శ్రీ మంత్రాల శ్రీనాథ్ | 2,116-00 |
| 30. | శ్రీ దువ్వూరి సాయిబాబా | 2,116-00 |
| 31. | శ్రీ గుండారపు వెంకటరమణ | 2,010-00 |
| 32. | శ్రీ మంత్రాల రామసోమయాజులు | 2,001-00 |

| | | |
|---|---|---|
| 33. | శ్రీ పంతం శ్రీనివాస్ | 2,000-00 |
| 34. | శ్రీ వైద్యుల గోపాలరావు | 1,400-00 |
| 35. | శ్రీ వూటుకూరి కేశవరావు | 1,316-00 |
| 36. | శ్రీ గ్రంధి శ్రీరామమూర్తి | 1,120-00 |
| 37. | శ్రీ జీను నూకరాజు | 1,120-00 |
| 38. | శ్రీ కోనే సత్తిబాబు | 1,116-00 |
| 39. | శ్రీ రెడ్నం జగదీశ్వరరావు | 1,116-00 |
| 40. | శ్రీ చల్లా ప్రభాకరం | 1,116-00 |
| 41. | డా॥ పాండురంగ విఠల్ | 1,116-00 |
| 42. | శ్రీ దండుమహంతి సత్యనారాయణ | 1,116-00 |
| 43. | శ్రీ వలవల సూర్యనారాయణ | 1,116-00 |
| 44. | శ్రీ సయ్యద్ మొహిద్దీన్ | 1,116-00 |
| 45. | శ్రీ రాపర్తి ఆదినారాయణ | 1,116-00 |
| 46. | శ్రీమతి మల్యాల బాలాత్రిపురసుందరి | 1,116-00 |
| 47. | శ్రీమతి మల్యాల పద్మావతి సుబ్బలక్ష్మి | 1,116-00 |
| 48. | శ్రీ రావుల అయ్యన్న | 1,116-00 |
| 49. | శ్రీ మేడిది మోహనరావు | 1,116-00 |
| 50. | శ్రీ పత్రి వెంకటరమణ | 1,116-00 |
| 51. | శ్రీ కొత్తపల్లి సూర్యనారాయణ | 1,116-00 |
| 52. | శ్రీ పోలిశెట్టి నాగేశ్వరరావు | 1,001-00 |
| 41. | శ్రీ గొరకపూడి చిన్నయదొర, సామర్లకోట 4 సిమ్మెంటు బెంచీలు | |
| | | **రూ. 12,24,475-00** |

**గ్రంథాలయ నిర్మాణ ఖర్చుల వివరములు :**

| | |
|---|---|
| బాదం అప్పారావుగుప్తా భవనము | 4,65,000/- |
| చెలికాని భావనరావు సభాసదన్ | 5,97,958/- |
| 4 నూతన షాపుల నిర్మాణము | 2,50,000/- |
| యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కళావేదిక | 1,35,000/- |
| ఆవంత్స సోమసుందర్ సభాసదన్ | 45,303/- |
| | 14,93,261/- |

**మునగాల భరతుడు**, గ్రంథాలయ ఉపాధ్యక్షుడు
సెల్ : 9441141210



# పిఠాపురం ప్రభ పిఠాపురానిదే

శివుని సతి సతీదేవి పార్థివ శరీరమును శ్రీ మహావిష్ణువు అష్టాదశ ఖండాలుగా ఖండించాడు. అందులో దశమభాగం పీఠభాగము లేక పిష్టభాగము యిచ్చట పడుటవలన ఈ పురమునకు పిష్టపురం, పీఠికాపురం అనే పేర్లు వచ్చాయి.

500 సం॥రంల క్రితం శ్రీనాథమహాకవి, 5000 సం॥రంలకు పూర్వం వ్యాసమహర్షి యీ పట్టణాన్ని సందర్శించినట్లు తెలుస్తుంది. ఇదికాక చైనా దేశపు రాయబారి హియాన్‌త్సాంగ్ మన దేశమునకు వచ్చి యిచ్చటి విశేషములు వ్రాయుటలో దక్షిణమున పిష్టపురమను నొక ప్రసిద్ధమైన పట్టణమున్నదని వ్రాసాడట.

పిఠాపురం పూర్వకాలమునుండి అనేక రాజ్యాలకు రాజధానిగా వుండేదని, పిఠాపురం కోట శత్రువులకు చొరరానంత బలిష్ఠంగా వుండేదట. క్రీస్తు పూర్వమె మగధరాజ్యాధిపతులైన నందులు, మౌర్యులు, గుప్తులు పిఠాపురంను ప్రాంతీయ రాజధానిగా చేసికొని పరిపాలించేవారు. శాతవాహనుల కాలములో కూడ పిఠాపురం ఒక మండలానికి రాజధానిగా వుండెడిది. క్రీ.శ. 210 లో ఆంధ్రప్రభువు శ్రీవాశిష్టపుత్రస్వామిసిరి పిఠాపురమును పరిపాలించాడు. దక్షిణ చాణక్యరాజు రెండవ పులకేశి క్రీ. శ. 625 లో పిఠాపురంను జయించి తన రాజప్రతినిధిగా తమ్ముడు విష్ణువర్ధనుని నియమించాడు. ఇతనిని కుబ్జ విష్ణువర్ధనుడని కూడ అంటారు. అతడు స్వతంత్రుడై వేంగి రాజ్యాన్ని పిఠాపురంను రాజధానిగా చేసికొని పాలించాడు. విష్ణువర్ధనుని తరువాత తూర్పు చాళుక్యులు పరిపాలించారు. రెడ్డిరాజులు అనంతరము తూర్పుతీర ప్రాంతమంతా గజపతుల వశం అయ్యింది. శ్రీకృష్ణదేవరాయలు కళింగము వరకు జయించాడు. తరువాత తల్లికోట యుద్ధం అనంతరము 1571 నాటికి ఉత్తర సర్కారులన్నియు గోలుకొండ నవాబుల పాలనలోకి వచ్చింది. గోలుకొండ నవాబులకు సేనానాయకులుగా వున్న వెలమ కులస్తులైన రావు వంశీయులకు పిఠాపురం సంస్థానము సంక్రమించినది.

నవాబును చంపటానికి గుఱ్ఱంమీద దౌడు తీస్తు వస్తున్న వజీరును ఒక్క వ్రేటుతో గుఱ్ఱంతో సహా ఆరు ముక్కలుగా నరికిన పరాక్రమశాలి తెలుగురాయణంగారు. తెలుగు రాయణంగారి స్వామికార్య పరాతంత్రకు మెచ్చి గోలుకొండ నవాబు రాజమండ్రి సర్కారుకు సర్దారుగా నియమించి

తరువాత అనపర్తి, పిఠాపురం మొదలైన గ్రామాలను జాగీరుగా యిచ్చాడు. పిఠాపురం పరిపాలించిన పద్మనాయక రాజులె వెలమవారు. వేలమ్మదేవి అనే అమ్మవారి దయకు పాత్రులై పరాక్రమము, ఐశ్వర్యము కలిగి వెలమవారయ్యారు అని అంటారు. వీరి మూలపురుషుడు రేచర్ల బేతాళ నాయకుడు. పిల్లలమర్రికి ప్రభువు. కాకతీయ సార్వభౌముడు గణపతిదేవునకు సహాయపడుతూ ఓరుగల్లు కోటకు బురుజులు కట్టి ఒక్కొక్క బురుజుమీద 77 మంది వెలమవీరులకు ప్రతిష్ఠాపన చేసి శత్రువులకు దురుభేద్యముగా ఆ కోటను నిర్మించాడు. ఆయన కొడుకు రేచర్ల ప్రసాదిక్య నాయకుడు రుద్రమదేవికి అంగరక్షకుడుగా, సైన్యాధ్యక్షుడుగా, మంత్రిగా వుంటూ కాకతీయ సామ్రాజ్యమును విస్తరింపజేసిన మహావీరుడు. పలనాటి బ్రహ్మనాయుడు బేతాళనాయుడు మనుమడె వీరి వంశమువారే అయిన అనపోతనాయుడుకి రేచడు అనే మాలవాడు తన ప్రాణములను దారపోసి అనేక ధనరాసులు యితనికి అందజేస్తాడు. ఇప్పటికి రేచడికి గౌరసూచకముగా వారు వివాహము చేసికోవటానికి ముందుగా రేచర వంశస్తునకు పెండ్లి చేస్తారు. నా మిత్రుడు స్వర్గీయ రావు విశ్వేశ్వరరావు ఆ వంశమువారికి పెళ్ళి చేసి తరువాతే అతను పెండ్లి చేసికోవటం నాకు తెలుసు.

రాచకొండ పరిపాలకుడు సర్వసింగభూపాలుడు వీరి వంశంవాడే. శ్రీరంగములో పన్నెండుమంది ఆళ్వారులతోపాటు పదమూడవ ఆళ్వారుగా ప్రసిద్ధి పొందిన రావు మాధవరాయణంగారు సర్వసింగభూపాలుని సోదరుడే. కంచిలో వైష్ణవులకు, శైవులకు మధ్య పోరాటం జరిగినప్పుడు మాధవరాయణంగారు వైష్ణవులు పక్షం చేరి యుద్ధము చేశారు. శిరస్సు తెగిన ఆయన మొండెము చాల దూరము ముందుకు నడిచి జంబుకేశ్వరం గుడిదాక వెళ్లి పడిపోయింది. ఆ స్థలమే వైష్ణవులకు, శైవులకు సరిహద్దు అయింది. వీరి వంశం వారే పెద్ద రాజావారు అని పిలవబడేవారు. గంగాధర రామారావుగారు 1890 వరకు పాలించి అఖండకీర్తి సంపాదించారు. ఆయన కుమారుడు శ్రీ రాజా రావు వేంకట కుమార మహీపతి సూర్యారావు బహద్దూరు. 1907 లో పట్టాభిషేకము చేసికొని 1949లో జమీందారీల ప్రభుత్వము రద్దు చేసేవరకు పిఠాపురంను పాలించారు. వీరి రాజ్యకాలములో పిఠాపురం మూడు పువ్వులూ ఆరు కాయలగా విలసింది. వీరి పాలనలో సంగీత సాహిత్యాలకు ఆటపట్టుగా విద్యలకు, విజ్ఞానానికి పట్టుకొమ్మగా కళలకు నెలతావుగా , శాస్త్రాలకు పుట్టినిల్లుగా సరస్వతికి కేళిగృహముగా వేదవిద్యలకు ఆలవాలంగా పురాణ ప్రసిద్ధమైన దివ్యతీర్థంగ చరిత్ర ప్రసిద్ధమైన పట్టణంగా వెలసింది.

రచన : **కొత్తెం సుబ్బారావు**
గ్రంథాలయ కమిటీ ఉపాధ్యక్షులు

A Brief History of
## SRI SURYANARAYANA VIDYANANDA GRANDHALAYAM



**- Dr. K.VENKATARAO, M.BBS.**

Pithapuram is an ancient and historically significant place with a history to two thousand yeras and it was a seat of power to various dynasties ruling over the area for generations. Its lush green, fertile fields, fed by seemingly perennial waters of Yeleru, make it rich and flourshing.

The first decade of twentieth century saw R.V.K.M. Surya Rao Bahaddur coming to power and with him came Sri Raghupati Venkata Ratnam Naidu garu and Mokkapati Subba Raidu who brought with them a fresh breeze and modern thought into otherwise sleepy and backward place.

As the independance movement was gaining ground and with it the library movement, some patriotic people with the intention of disemination knowledge into the society, particularly Sri Malireddy Venkata Raidu, Vepuri Gopaladasu etc. inspired by the patrotic fervour started a library on 16.3.1915 and named it Vidyananda Pustaka Bhandagaram. The library attracted people of all ages and helped the spread of knowledge in the society. This has inspired another group of people like Dasari Laxmana Swamy, Hanumanla Suryanarayan etc, who were loyal to Maha Rajah to start another library naming it Sri Surya Raya Pustaka Bhandagaram on 12.3.1916

Both the groups collected books from the public of Pithapuram and nearby villages and tried their best to improve the book strength in their own ways. To ward off rivarly between the groups and to give a much sought after impetus to the library movement, the elders of the town advised them to unite bothe the libraries and complement their efforts in improving the library for which they promptly agreed and did the same naming it 'Sri Suryaraya Vidyananda Grandhalayama and established it in a hall in the spacious bungallow of Sri Damera Swamulu Babu garu.

The library funcitoned from there for a period of 27 yrs uninterruptedly upto 1942 when the library acquired its own premises. During these twenty seven years library held literary meeting periodically, honoured poets and scholars of repute. The present premises was bought in 1942 by then existing executive body comprising Dr. Thanikella Satyanarayana ch. Bhavana Rao and Avantsa Somasundar. There were two seperate buildings in the place and there was sufficient room for books and also to conduct literary meetings and discussions on various subjects of importance. It became a hub of political and cultural activities and a galaxy of great telugu poets and pundits participated in various literary activities. Sri Devulapalli Krishna Sastry used to frequently visit the place and participate in literary discussion. The library was at ita height of glory attracting people from far and near and helped to improve the cultural level of the area.

After the independance. as the days go by, the management became a bit lax and the poeple who were in charge of the library gave importance to extra library activities rather than literary, the books were thrown uncaringly into one of the buildings and the

other was used for their own " Cultural activities."

The library lovers were much worried about the happenings and they sought the help of Sri Ch. Bhavana Rao garu, to rescue the library from the clutches of the untoward elements. He promptly agreed to take up the responsibility; tried his best ot improve the situation and when all the efforts failed, fought a legal battle which lasted for 10 years won the case and got them evicted from the place, restoring the library to its original grandeur. From then on he took the rains fo management and ran it in his own inimitable style. He improved the book strength, got the buildings repaired and conducted with grace, the usual literary and cultural activities.

In 1975, at the completion of 60 years of existence "Vajrotsavam" was performed and a number of Telugu luminaries like Sri Pathuri Nagabhushanam garu, M.R. Apparao, Gangadhara Rama Rao, a Scion of royal family, C. Narayana Reddy, Sri Bhashyam Appalacharyulu, Madhunapanthula Satyanarayana Sastry, Vemparala Suryanarayana Sastry were honoured which brought glory to the library.

He got a shopping complex built by the contributions from philanthropic public to improve the revenue to library. He also got a small building built at the completion of '1000' months, naming it "Sahasra Chandra Darsana Bhavan" at the back of the main building. The days were passing peacefully and as the fate would have it, one of the buildings in the year 2000, collapsed and the other was also threatening to do the same sending the library lovers jittery, Shaken and disheartened.

Things will not stay static, They seek and find new avenues. At this crucial time, came on to the sene Sri Badam Madhavarao, a philanthropist par excellance, who returned from Bangalore to his native place Pithapuram wiht the intention fo doing some servive to it. When Sri Bhavana Rao garu, with his penchant for achieving his objectives, met him alongwith other members with a request to construct a building to the library, he gladly accepted and constructed the present building with his own funds to the great satisfaction and happiness of the library lovers.

The library with the help of Madhava Rao extended the shopping complex increasing the revenue to the library relieving the management of the financial constraints.

After Bhavana Rao garu passed away it was thought proper to make his memory a living one, and in his memory a hall was built over the main building naming it' Chelikani Bhavana Rao Sabha Sadan' Sri Yarlagadda Laxmi prasad helped construction of a dais in the open to fecilitate the conduction of public meetings.

The library houses 25000 books to its credit from all fields of knowledge in earlier days Rao Ramayamma Rao garu of Laxminarasapuram estate gave her entire library to this, much to the pleasure of book lovers. K.V. Kondala Rao, Dr. Aluri Vijayalaxmi, R.v. Subbarao donated their libraries greatly improving the book strength Sri Abbireddy Ramachandrareddy gave books for the use of students going to competitive examinations.

The library is now self sufficient and entering its 100th year with pride and glory much to the delight of the book lovers of the place and it is indeed hoped it will flourish through the centuries a head with the love and affection of the public and blessing of the wise. Library and the book are the most sacred. And the very life of the Progressive society.

# శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు పూర్వాపరాలు

తెలుగు నిఘంటువులలో విశిష్ట చరిత్ర కలిగినది; సుదీర్ఘకాలం నిర్మాణం జరిగినది శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు మాత్రమే. తీవ్ర విమర్శలకు లోనయ్యిందీ ఈ నిఘంటువే. పిఠాపురం చివరి జమీందారు మహాదాత, విద్వత్పోషకుడు, అత్యున్నత వ్యక్తిత్వం తన సొంతమైన మహారాజా శ్రీ రావు వేంకట కుమార మహీపతి సూర్యారావు బహుదూర్ వారి ఆర్థిక సహాయంతో వారి పేరిట వెలువడిన నిఘంటువు సూర్యరాయాంధ్ర నిఘంటువు. దాని పుట్టు పూర్వోత్తరాలు, ఆ నిఘంటువు నిర్మాణానికై అపరిమితమైన ధనాన్ని, కాలాన్ని, మేధస్సును వెచ్చబెట్టిన మహానుభావుల గురించి తప్పక తెలుసుకోవాలి.

సూర్యరాయాంధ్ర నిఘంటువుతో ఇద్దరి పేర్లు విడదీయలేని విధంగా ముడిపడ్డాయి. ఒకరు పిఠాపురం మహారాజా, రెండవవారు జయంతి రామయ్య పంతులు.

బ్రిటీష్ ప్రభుత్వం బ్రిటిష్ ఇండియాలో పూర్తిస్థాయిలో పరిపాలన చేపట్టిన తరువాత స్థానిక సంస్థానాధీశులందరూ పేరుకే రాజులయ్యారు. పూర్వకాలంలోలాగా యుద్ధాలు, రాజ్యవిస్తరణ, పొరుగు రాజ్యాలపై ఒక కన్నువేసి వుంచటం, రాజనీతిని అభ్యసించడం లాంటి కార్యక్రమాలు అవసరం లేకపోయాయి. తన సంస్థానంలో ప్రజల వద్దనుండి పన్ను వసూలు చేసి, బ్రిటీష్ ప్రభుత్వం తన సంస్థానానికి విధించిన పేష్కష్‌ను చెల్లించే ఉద్యోగిగా రాజు మారిపోయాడు. పేరుకి బ్రిటిష్ ప్రభుత్వం వారిని రాజాలని, మహారాజాలని గౌరవిస్తూవున్నా వాస్తవానికి వారు 'బిల్ కలెక్టర్' గానే పనిచేశారు. ఈ దశలో ఏర్పడిన 'వాక్యూమ్'లో ఏంచేయాలో తెలియక కామినీ లోలురైనవారు కొందరు; వేటవ్యసనంలో పడినవారు కొందరు; గుర్రపు పందాలలో చిక్కుకొన్నవారు కొందరు; వారసత్వపు తగాదాలలో, సంస్థానంలోని ప్రజల హక్కుల హరణోద్యోగంలో కోర్టు పక్షులయినవారు కొందరు; కుక్కలను పెంచి ఆడంబరంగా పెళ్లీపేరంటాలు చేసేవారు కొందరు; ఇలా మన సంస్థానాధీశులు, జమీందారులు రకరకాల కాలక్షేపాలు వెతుక్కొన్నారు. ఆంధ్రభాష అదృష్టం కొద్దీ సూర్యారావు గారు మాతృభాషాదేవి సేవలో తరించారు.

సూర్యారావుగారు బాల్యంలో కొద్దిగా ఇబ్బందులు పడ్డారు. వీరు పుట్టకముందు తండ్రి గంగాధర రామారావుగారు వెంకటగిరి రాజవంశీకులలో ఒకరిని దత్తు తీసుకున్నారు. దత్తుడికి, ఔరసుడైన సూర్యారావుగారికి పిఠాపుర సంస్థానపత్యంలో తగాయిదా ఏర్పడింది. వివాదం న్యాయస్థానానికి చేరింది. ఈ సమయంలో సూర్యారావుగారు మద్రాసులో విద్యాభ్యాసానికి వెళ్లారు. అక్కడ తెలుగు

పండితులు మొక్కపాటి సుబ్బారాయుడుగారు, మొక్కపాటివారి అధ్యాపనమే సూర్యారావుగారిలో మాతృభాషపై అభిమానం, గౌరవం మొలకెత్తడానికి తోడ్పడింది. తదనంతరం సంస్థానాధిపత్యం సూర్యారావుగారిని వరించిన తరువాత ఆయన చేసిన భాషాసేవకంతా మొక్కపాటి వారు చేసిన బీజావాపనమే కారణం. సుబ్బారాయుడుగారిని మొదట తనకు ఆంతరంగిక కార్యదర్శిగా తీసుకొని, తరువాత దివానుగా చేశారు. నాకు దొరికిన సమాచారం మేరకు సుబ్బారాయుడుగారు దివానుగా ఉన్న కాలంలో సూర్యారావుగారు 26 తెలుగు పుస్తకాలను ప్రచురించారు. ఎందరో రచయితలకు పుస్తక ముద్రణ కొరకు సహాయం చేశారు. ఆ రోజుల్లోనే అంటే 1920 ప్రాంతాలలో తెలుగు టైప్ మిషన్‌ను తయారుచేయించారు.

సూర్యారావుగారు తెలుగు ప్రాచీన సాహిత్యాన్ని క్షుణ్ణంగా అవలోహన చేసినవారు. వారు చాలా కొద్ది రచనలు చేశాడు. అవి ప్రధానంగా వారు ప్రచురించిన పుస్తకాలకు పీఠికల రూపంలో ఉన్నాయి. సర్వజ్ఞ సింగభూపాలుని 'రత్నపాంచాలిక' నాటకం తెలుగు అనువాదానికి గ్రాంథిక భాషలో ఆయన మంచి పీఠిక రాశారు.

జయంతి రామయ్య పంతులుగారు (1860–1941) తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం సమీపమందలి ముక్తేశ్వరంలో జన్మించారు. ఇంగ్లీషు చదువుకొన్నారు. పిఠాపురంలోని మహారాజా పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా పనిచేశారు. న్యాయవాది పరీక్షలో ఉత్తీర్ణులై, రెవిన్యూశాఖలో చేరి త్వరలోనే డిప్యూటీ కలెక్టర్ అయ్యారు. 1911 నుండి 1913 వరకు మద్రాస్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ గా పనిచేశారు. అంత తీవ్రమైన ఉద్యోగపుటొత్తిళ్లలో ఉండి కూడా రామయ్యగారు భాషాభిమానాన్ని వదలక, సాహిత్యరంగంలోనూ తీవ్ర కృషి చేశారు. ఎన్నో పరిశోధనాత్మక వ్యాసాలు రాశారు. శాసనాలను ఎన్నింటినో పరిష్కరించి ప్రచురించారు.

పంతులు గారు మద్రాసులో ఉన్నప్పుడు ఆంధ్రభాషా వాఙ్మయాభివృద్ధికి ఒక మహాసంఘాన్ని ఏర్పరచవలసిన ఆవశ్యకత గురించి నొక్కి చెబుతూ ఆంధ్రపత్రిక ఉగాది సంచికలో ఒక వ్యాసం రాశారు. దీనికి స్పందించి పిఠాపురం మహారాజా సూర్యారావు బహద్దరు వారు (1885 – 1964) తమ మద్రాసు బంగాళా 'డన్మోర్‌హౌస్'లో 26–3–1911 నాడు ఒక చిన్న సభ ఏర్పాటు చేశారు.

సభచిన్నదే కానీ విచ్చేసినవారు మహామహులు. కందుకూరి వీరేశలింగం, వేదము వేంకటరాయశాస్త్రి, మొక్కపాటి సుబ్బారాయుడు (పిఠాపురం దివాన్), చెన్నాప్రగడ భానుమూర్తి, గోటేటి కనకరాజు, వావిలికొలను సుబ్బారావు, కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావు ఇలాంటి దిగ్గజాలు ఆ సభలో ఉన్నారు. ఆ సభలో ఆంధ్రభాష, ఆంధ్రవాఙ్మయం అభివృద్ధికి ఒక సంఘం అవసరం అని జయంతి రామయ్య అలాంటి సంఘమే ఏర్పడితే ఈ సంఘం ఆధ్వర్యంలో సమగ్రమైన నిఘంటు నిర్మాణం జరగాలని వీరేశలింగం ప్రతిపాదించారు. ఈ రెండు ప్రతిపాదనలు సాధ్యమైనంత త్వరలో

కార్యరూపం దాల్చాలని, అందుకు అవసరమైన ధనమంతా తానే యిస్తానని సూర్యారావు గారు వాగ్దానం చేశారు.

దీనితో చకచకా 12-5-1911 నాటికి భాషా విషయక సంఘం ఆంధ్రసాహిత్య పరిషత్తు పేరుతో ఏర్పడింది. "తెలుగు భాషలోని పదములకు వ్యుత్పత్తి మొదలగువానిని నిరూపించుచు లక్ష్యసహితముగ నర్థమును వివరించు సర్వంకషమగు నిగంటువొకటి రచించి ప్రకటించుట" పరిషత్తు ప్రథమ కర్తవ్యంగా ఎన్నుకొన్నది. ఇలా కందుకూరి వారి ప్రతిపాదన వలన, సూర్యారావు గారు ధన సహాయం చేస్తాననటంతో, జయంతి రామయ్య గారు కార్యనిర్వాహకులుగా సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాణానికి పునాది పడింది.

నిఘంటు నిర్మాణం ఎలా ఉండాలో, తాము ఎలా నిఘంటువును నిర్మించబోతున్నారో రామయ్యగారు, ఆంధ్రసాహిత్య పరిషత్ పత్రిక 1912, డిసెంబర్ సంచికలో ఒక విపుల వ్యాసాన్ని రాశారు. నిఘంటు నిర్మాణంలో ఆసక్తి ఉన్నవారు, నిర్మాణ విధానం తెలుసుకోగోరేవారు తప్పక చదవవలసిన వ్యాసం అది. జయంతి వారు నిఘంటు నిర్మాణానికి కావలసిన ప్రాతిపదికలన్నీ సమకూర్చుకొంటున్నారు. కానీ నిఘంటు సంపాదకులు వారు కాదు. 'అభినవ మల్లినాథసూరి' శ్రీవేదము వేంకటరాయశాస్త్రిగారు.

నిఘంటు కార్యస్థానాన్ని చెన్నపట్టణంలోనే పిఠాపురం రాజావారు ఏర్పాటు చేశారు. రెండేళ్ళు గడిచాయి. వేదమువారి ఆధ్వర్యంలో పని చురుకుగా సాగటం లేదని సూర్యారావుగారు అభిప్రాయపడి నిఘంటు కార్యాలయాన్ని కాకినాడకు గాని, పిఠాపురానికి గానీ మార్చదలిచారు. 1918లో కార్యాలయం పిఠాపురానికి తరలింది. అక్కడకు రావటానికి వేదము వారు అంగీకరించకపోవటంతో అప్పుడు జయంతి రామయ్య గారు సంపాదకులయ్యారు.

జరిగిన పనిని పరిశీలించగా పెద్దగా పని ఏమీ జరగలేదని, వేంకటరాయశాస్త్రిగారు చేసిన పని నిఘంటు నిర్మాణానికి అక్కరపడదనీ తెలిసింది. పని రాక్షసుడైన జయంతి వారి ఆధ్వర్యంలో నిఘంటు నిర్మాణం వేగం పుంజుకొంది. ఈ కృషిలో జయంతి వారికి సహకరించిన నాటి పండితుల పేర్లనైనా స్మరించుకోవడం విధి.

తంజనగరం తేవప్పెరుమాళ్లయ్య, పురాణపండ మల్లయ్యశాస్త్రి, పేరి పేరయ్య శాస్త్రి, శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి, శ్రీపాద పాపయ్యశాస్త్రి, కూచి నరసింహం, చర్ల నారాయణశాస్త్రి, పిశుపాటి చిదంబరశాస్త్రి, వెంపరాల సూర్యనారాయణశాస్త్రి, దర్భా సర్వేశ్వరశాస్త్రి, పిశుపాటి విశ్వేశ్వరశాస్త్రి, కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రి, బులుసు వెంటేశ్వర్లు చిలుకూరి వీరభద్రశాస్త్రి, ఇంద్రకంటి సూర్యనారాయణశాస్త్రి; వీరందరూ గొప్ప పండితులు. 'తాళీదళపుటకాంతార ప్రకర' పరిశోధకులు.

ఈ పండిత బృందం కృషి వలన సూర్యరాయాంధ్ర నిఘంటువు మొదటి సంపుటం 1936 ఏప్రిల్‌లో విడుదల అయ్యింది. పిఠాపురం మహారాజా, యువరాజా, సర్వేపల్లి రాధాకృష్ణయ్య, వేపాప రామేశం, కాశీనాథుని నాగేశ్వరరావు, కాశీకృష్ణాచార్యులు, కోరాడ రామకృష్ణయ్య, నేలటూరి వేంకటరమణయ్య, మల్లంపల్లి సోమశేఖరశర్మ, దువ్వూరి రామిరెడ్డి, ఓలేటి వేంకట రామశాస్త్రి (వేంకట పార్వతీశ కవులలో ఒకరు), గన్నవరము సుబ్బరామయ్య, పురాణం సూర్యనారాయణ తీర్థులు, 'విద్యాసుందరి' బెంగుళూరి నాగరత్నమ్మ వంటి ప్రసిద్ధులంతా ప్రథమ సంపుటం ఆవిష్కరణ సభకు విచ్చేశారు.

1911లో నిఘంటు నిర్మాణం మొదలుపెట్టి 1936లో మొదటి సంపుటి (అ–ఔ) విడుదల అయినా తరువాత సంపుటాల పని వేగంగా జరిగిందనే చెప్పాలి. రెండవ సంపుటం (క–జ) 1939లో. మూడవ సంపుటం (చ–తృ) 1942లో, నాల్గవ సంపుటం (తె–స్ర) 1944లో ఐదవ సంపుటం (ప–భ్రే) 1958లో ఆరవ సంపుటం (మ–లౌ) 1958లో ఏడవ సంపుటం (వ–వ్రై) 1958లో ఏడవ సంపుటానికి అనుబంధం (శ–హ్వా) 1972లో విడుదల అయ్యాయి. ఇలా 60 సంవత్సరాలపాటు సుమారు 40మంది పండితుల సహాయంతో, నలుగురు సంపాదకుల ఆధ్వర్యంలో సూర్యరాయంధ్ర ం వెలుగుచూసింది.

మొదటి నాలుగు సంపుటాలు పూర్తి అయ్యేటప్పటికి 20 లక్షల రూపాయలు ఖర్చు అయ్యింది. ఎక్కువమంది కొనటానికి వీలుగా నిఘంటు వెలను చాలా తక్కువ ఉంచడంవలన అమ్మకం మీద రాబడి పెద్దగాలేదు. ఇంతలో 1947లో దేశం విముక్తమై, జమీందారీలన్నీ రద్దయి దివాణం యెత్తుపడింది. ఇక నిఘంటు నిర్మాణానికి సూర్యారావు గారు ఆర్థిక సహాయం చేయలేకపోయారు. నిఘంటు కార్యాలయం నిర్వహణకు, పండితుల పోషణకు అయిన ఖర్చు కూడా పిఠాపురం దివాణాన్ని ఆర్థికంగా బాగా కుంగదీసింది. అందువలన నాల్గవ సంపుటం ప్రచురణ తరువాత అంటే 1944 తరువాత ఐదవ సంపుటం రావడానికి బాగా విలంబన అయ్యింది.

తిరిగి నిఘంటు కార్యాలయాన్ని 1949లో మద్రాసుకు మార్చారు. సంపాదక బాధ్యతలు గిడుగు సీతాపతి గారు ఉమ్మడి మదరాసు ప్రభుత్వ సహకాంతో నాల్గవ సంపుటం సంపాదకులైన కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రి గారి పేరుతోనే 5,6,7 సంపుటాలు ప్రచురించగా, అనుబంద సంపుటం దివాకర్ల వేంకటావధాని, పాటిబండ మాధవశర్మగారి కృషివలన వెలువడింది. మొత్తానికి యజ్ఞం పరిసమాప్తి అయ్యింది.


సూర్యారావుగారు, జయంతి రామయ్యగారు పచ్చి గ్రాంథికవాదులు. వారి పోషణ, ఆధ్వర్యంలోనే ఆంధ్రసాహిత్య పరిషత్, దాని పక్షాన ప్రచురితమయ్యే పరిషత్ పత్రిక గ్రాంథిక భాషకే నిబద్ధం అయ్యాయి. దానితో సహజంగానే నిఘంటువులో కూడా వ్యావహారిక భాషకు చోటు దక్కలేదు. ఇదే సూర్యరాయాంధ్రంలో పెద్దలోపం.

అయితే పూర్వం వెలువడిన ఆంధ్ర వాచస్పత్యము, లక్ష్మీనారాయణీయము, శబ్దార్థ చంద్రిక, ఆంధ్రపద పారిజాతము, శబ్దరత్నాకరము వంటి నిఘంటువుల కన్నా సూర్యరాయాంధ్రం మేల్తరమైనది. ఒక పదానికి ఉన్న పెక్కు అర్థాలను, ఆ అర్థాలకు ఆయా కవుల ప్రయోగాలను హెచ్చుగా చూపింది. పూర్వపు నిఘంటు కర్తలు నిర్లక్ష్యం చేసిన శాసన ప్రయోగాలను సూర్యారాయాంధ్రం స్వీకరించింది. తెలుగుకి మంచి నిఘంటువు కావలసిన అవసరాన్ని గుర్తించి, నిర్మాణానికి సంకల్పించిన పిఠాపురం మహారాజా సూర్యారావు బహద్దర్ భాషాభిమానులకు ఆదరణీయుడు.

సూర్యరాయాంధ్ర నిఘంటువు అసమగ్రమని, తప్పులకుప్ప అని, లోపభూయిష్టమని గిడుగు రామమూర్తి, వడ్లమూడి వెంకటరత్నం తీవ్రంగా విమర్శించారు. వ్యావహారిక పదజాలం లేని ఈ నిఘంటువును గిడుగువారు అసలు సమించలేక పోయారు. నిఘంటువును విమర్శిస్తూ, వ్యతిరేకిస్తూ పుంఖానుపుంఖాలుగా వ్యాసాలు రాశారు. ఆ తరువాత వారి కుమారుడు గిడుగు సీతాపతి గారి ఆధ్వర్యంలోనే కొన్ని సంపుటాలు వెలువడటం ఒక విశేషం. గిడుగువారు ఎంత కత్తికట్టినా కావ్యభాషా పదాలకు సూర్యరాయాంధ్రం చేసిన అర్థనిర్ణయమే ప్రామాణికమని పండితులు ఆదరించారు.

ఇప్పటికి తెలుగులో సుమారు 200 రకాల నిఘంటువులు లభిస్తున్నాయి. అయినా తెలుగుకి సమగ్రమైన నిఘంటువు నేటికీ రూపుదిద్దుకోలేదు అనే చేదు నిజాన్ని అంగీకరించక తప్పదు.

రచన: **శ్రీ మోదుగుల రవికృష్ణ** ఎం.ఎ, ఎం.ఇ.డి.,
(తెలుగు లెక్చరర్–ఆర్.వి.ఆర్.బి.ఇ.డి. కళాశాల)
గుంటూరు.



## సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ ఉద్దీపకులు

**1. శ్రీశ్రీ రావు వెంకట కుమార మహీపతి సూర్యారావు బహుద్దూర్** : వీరు బాషాభిమానులు. హరిజనోద్దారకులు. ఉన్నతవిద్యాలయములలో హరిజనులకు ప్రవేశము కల్పించిన అనాధ పోషకుడు. వీరు మొదట వారి రాజావారి కోటలో సూర్యరాయ గ్రంథాలయము స్థాపించిన బాషాభిమాని. అదే నేటి గ్రంథాలయపు తొలిమెట్టు. వీరు హరిజనుల కొరకు, అనాధ స్త్రీలకొరకు అనేక ఉపకార వేతనములిచ్చిన మహాదాత. కాకినాడ కళాశాల విద్యార్థులకు 'రామమోహన' వసతి గృహము ఏర్పాటు చేసిన దయాశీలి. శ్రీ యస్.వెంకన్న, ఐ.ఎ.ఎస్. పద్మశ్రీ బోయి భీమన్న, కొండ్రు శ్రీరామచంద్రమూర్తి, ఐ.ఎ.ఎస్. వంటి హరిజన విద్యావేత్తలు వీరి ఫలమే. ఆంధ్రబాషా నిఘంటువును తయారుచేయుటకై పండితులను నియమించి (రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ జయంతి రామయ్య పంతులుగారి అధ్యక్షతన) భాషా నిఘంటువును నెలకొల్పిన విద్యావేత్త.బాషావేత్తలకు నిత్య సంస్మరణీయుడు. విశ్వవిద్యాలయం వారు వీరి బాషా సేవలకు వీరికి డి.లిట్. బిరుదాన్ని ఇచ్చి సత్కరించారు. పిఠాపురం ప్రజలు వారికి ఎప్పుడ ఋణపడియున్నారు.


**2. గ్రంథాలయ పితామహ - అయ్యంకి :** గ్రంథాలయ పితామహ అయ్యంకి వెంకటరమణయ్యగారు కొంకుదురులో 1890 లో జన్మించినారు. 1907 లో బెంగాలీ నాయకుడు బిపిన్‌చంద్రపాల్ రాజమండ్రి వచ్చినపుడు ఆయన ఉపన్యాసములకు ముగ్ధుడై ప్రజాసేవకు మరియు బాషాసేవకు తన్ను తాను అంకితము చేసుకున్న ధన్యుడు. వీరితోపాటు 'ఆంధ్రపత్రిక' గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు మరియొకరు. వీరు ఇద్దరు మన గ్రంథాలయ పితామహులు శ్రీ చెలికాని భావనరావుగారికి ఆప్తులు. ఈ గ్రంథాలయమునకు స్ఫూర్తిదాతలు. గ్రంథాలయ ఉద్యమము, వందేమాతర ఉద్యమముతో సమానముగా ఎదిగి ప్రజలను చైతన్యవంతులను చేయుటలో ఆంధ్రాలో గ్రంథాలయపు స్థాపనలు అప్పటినుంచి జరిగినవి. 1911 సం॥రంలో విజయవాడలో ఏర్పాటు అయిన శ్రీ రామమోహన్ గ్రంథాలయమునకు అయ్యంకి సెక్రటరీగా ఎన్నికైన దానిని అభివృద్ధి చేసిరి.

1915 లో "గ్రంథాలయ సర్వస్వం" అనే మాసపత్రిక నడిపారు. ఆ పత్రిక నేటికీ అలరారుచున్నది. గ్రంథాలయమునకు వచ్చుచున్నది. 1942 లో ఆయనకు గ్రంథాలయ పితామహ బిరుదు వచ్చినది. 1972 ఆయనకు భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదునిచ్చి సత్కరించారు. విజయవాడలో 1979 లో ఆయన కీర్తిశేషులైనారు.

**3. శ్రీ చెలికాని భావనరావుగారు (1915-2009) :** శ్రీ చెలికాని భావనరావుగారు శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయపు పునరుద్దీపకులు. ఆయన కొంతకాలము తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయపు కమిటీకి ఉపాధ్యక్షులు. ఆయన సోషలిస్టువాది. వారు గ్రంథాలయపు పునరుజ్జీవమునకు తోడ్పడినారు. ఆయన లేకుంటే ఈనాడు ఈ గ్రంథాలయం లేదని చెప్పవచ్చును. ఆయన 2009లో పిఠాపురంలో కీర్తిశేషులైనారు. ధన్యజీవులు.

**4. శ్రీశ్రీ బాదం అప్పారావు భాగవతార్‌గుప్తా (1916-1991) :** శ్రీశ్రీ బాదం అప్పారావుగుప్తా భాగవతార్‌గారి పేర వారి కుమారులు శ్రీ బాదం మాధవరావుగుప్తాగారు నిర్మించిన (26-9-2001)న నూతన భవనములోనే నేటి యీ గ్రంథాలయము కొలువు తీరియున్నది. శ్రీ బాదం అప్పారావు భాగవతార్ పిఠాపురంనకు పేరు తెచ్చిన హరికథా భాగవతార్. ఆయన సంగీత సాహిత్యప్రియులు. ఆయన ప్రతి సంవత్సరము పేరు పొందిన హరికథా భాగవతార్‌లను పిఠాపురం రప్పించి ఆయన ఇంటి ఎదుట పందిర్లువేసి (అప్పుడు ఆయన ఇల్లు మాధవస్వామి గుడి ఉత్తరగోపుర ద్వారమువద్ద ఉండెడిది.) హరికథాగానసుధాంకరులతో సప్తాహము చేయించేవారు. వారు పూజ్యులు. భాగవతోత్తములు. వారి కుమారులు శ్రీ మాధవరావుగారు నేటి మన సూర్యరాయ విద్యానంద గ్రంథాలయపు కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులు. వదాన్యులు. స్నేహశీలి. నిరాడంబరులు.

రచన: **పత్రి రామకృష్ణ,** బి.యస్సీ. యం.ఎ.(హిస్టరీ)
నిత్యవిద్యార్థి, బాషాభిమాని, రిటైర్డు టెలికాం ఇంజినీరు.



# పీఠికాపురము - దేవాలయాలు


రచన: **కొత్తపల్లి సూర్యనారాయణమూర్తి,** యం.ఎ.,భాషాప్రవీణ
విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు


శ్రీమంతంబగు భారతావని, వేదాలకు కాణాచియైన వేదభూమి, దైవం మానవాకారంతో నడయాడిన దివ్యభూమి. పురాణాలకు పుట్టినిల్లైన పుణ్యభూమి. అట్టి భారతదేశమందు ఆసేతు హిమాచల పర్యంతము కొండ కోనలలో, గుహలలో తీర్థములందు, క్షేత్రములందు నెలకొన్న దేవాలయాలు లెక్కకు మిక్కిలిగానే ఉన్నవి.

దక్షిణభారతదేశమందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమందలి తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురము, ప్రఖ్యాతిగాంచిన శైవక్షేత్రములలో గొప్పగా చెప్పుకోదగిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రము. కవిసార్వభౌమ బిరుదునొందిన కూచిమంచి తిమ్మకవి తాను రచించిన "సర్పపుర మహాత్మ్యము" నందు పిఠాపురమును వర్ణించిరి.

పాదగయాక్షేత్రము అతిప్రాచీనమైన దివ్య శైవక్షేత్రము. గయాసురుని కోరిక మేరకు శ్రీ కుక్కుట లింగమూర్తిగా ఆవిర్భవించిన స్వయంభూలింగమూర్తి. ఈ క్షేత్ర సంసేవనము పితృముక్తికరము, సర్వపాప హరము, సర్వాభీష్టసిద్ధి ప్రదము, సర్వదుఃఖహరము.

ఈ భూమండలముపై పితృముక్తికరమైన క్షేత్రములు కేవలము 5 మాత్రమే. 1) శిరోగయ,బీహారు, 2) నాభిగయ, ఒరిస్సా, 3) పాదగయ, పిఠాపురం, ఆంధ్రప్రదేశ్, 4) మాతృగయ, సిద్ధిపూర్(గుజరాత్) 5) బదరీలో గల బ్రహ్మకపాలక్షేత్రము, ఉత్తరాంచల్. పిఠాపురంనందలి పాదగయాక్షేత్రములో పిండప్రదానము చేయుట తరతరాలుగా వచ్చుచున్న ఆచారము.

గయలో విష్ణుపాదములు మాత్రమే ఉన్నవి. పిఠాపురంలో విష్ణుపాదములు, గయుని పాదములు కూడ ఉండుట విశేష విషయముగా చెప్పుకొనవచ్చును. దత్తాత్రేయస్వామి, విగ్రహమూర్తి స్వరూపములో నుండుట పాదగయా క్షేత్ర విశేషము. పాదగయా క్షేత్రమందుగల అయ్యప్పస్వామివారి ఆలయమువద్ద విశేషముగా మాలధారణలు చేస్తారు. విశ్వేశ్వరాన్నపూర్ణాదేవుల ఆలయము కడ వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి 5 రోజుల పాటు కల్యాణోత్సవములు జరుగును.

ఉపాలయములలోగల శ్రీరాజరాజేశ్వరీదేవికి భక్తులు నిత్యము కుంకుమార్చనలు జరుపుతారు. శరన్నవరాత్రులలో వివిధ రకాల అలంకారములు చేస్తారు. అన్నసమారాధనలు జరుగుతాయి. ప్రధానాలయ నందిమండపములో నున్న నందీశ్వరుడు భక్తులందరిని ఆకర్షించే బహుసుందరమూర్తి.

లేపాక్షి నంది తరువాత అంత సుందరమైన విగ్రహమని పెద్దలంటారు. ఈ నంది ఏకశిలా నిర్మితము. సాలగ్రామ శిలానిర్మితము కూడ. రామాలయము జగద్గురు శంకరాచార్యస్వామి, నవగ్రహాలయము, సుబ్రహ్మణ్యేశ్వరాలయము, చండీశ్వర, దుర్గాదేవి, కాలభైరవ, సాయిబాబా శ్రీ విద్యాసరస్వతీ దేవాలయాలు వున్నవి. ఉపాలయములు కూడ భక్తులను భక్తి భావసంభరితులుగా చేయుచున్నవి.

దక్షయజ్ఞమును చూడవచ్చిన సతీదేవి, తండ్రి గావించిన శివనిందను సహింపలేక యోగాగ్నిచే దగ్ధమైనది. అప్పుడు పరమేశ్వరుడు ప్రళయకాల రుద్రుడై సతీదేవి మృతదేహమును భుజముపై వేసికొని ప్రళయ నృత్యము గావించసాగెను. శ్రీ మహావిష్ణువు సుదర్శన చక్రముచే సతీదేవి దేహమును అష్టాదశ ఖండములుగా ఖండించెను. ఆ పదునెనిమిది ఖండములు అష్టాదశ శక్తిపీఠములుగా ప్రసిద్ధి కెక్కినవి. సతీదేవి పీఠములు(పిరుదులు) పడినచోటే పిఠాపురముగాను, పీఠభాగమునకు అధిష్టాన దేవత కావున ఇచట అమ్మవారు పీఠాంబికగాను, పురుహూతుని (దేవేంద్రుడు)ని కోరిక మేరకు పురుహూతికాదేవి అనే నామముచే ప్రసిద్ధి గాంచినది. కావున ఈ గ్రామమును పురుహూతికాపురమని పిలుతురు.

దేవేంద్రుడు వృత్రాసురుని సంహరించుటచేత బ్రహ్మహత్యాపాతకమునకు గురియైనాడు. అందుచేత అయిదు చోట్ల పంచమాధవులను స్థాపించి, బ్రహ్మహత్యా పాతక నివృత్తిని పొంది పావనుడైనాడు. కాశిలో బిందుమాధవస్వామిని, ప్రయాగలో శ్రీవేణుమాధవస్వామిని, కేరళలోని పద్మనాభమందు శ్రీ సుందర మాధవస్వామిని, పిఠాపురమందు శ్రీ కుంతీమాధవస్వామిని, రామేశ్వరమందు శ్రీసేతు మాధవస్వామిని ప్రతిష్ఠించుట జరిగినది. పాండవులు వనవాస సమయమున కుంతీదేవితో పాటు సంచరించిన ప్రదేశమనియు, కుంతిపాండవుల క్షేమమునకై శ్రీ మహావిష్ణువుని ప్రార్థించెననియు, శ్రీ మాధవస్వామిగా సాక్షాత్కరింపగా కుంతి అర్చించి తరించినదనియు, ఆ కారణముగా కుంతీమాధవస్వామి అను పేరు ప్రసిద్ధమైనదనియు పెద్దలు చెప్పుదురు. ఈ కుంతీమాధవస్వామి ఆలయములో శ్రీ గోదాదేవి, శ్రీలక్ష్మీఅమృతవల్లితాయారు, శ్రీరామానుజులు, ఆళ్వారుల ఆలయములు కూడ గలవు.

పిఠాపురమున ఆపస్తంబ శాఖీయమైన సుమతీరాజశర్మలను దంపతులుండెడివారు. వారికి పాదనేత్రములు లేని కుమారులిరువురుండిరి. ఒకనాడు వారింట పితృకార్యము వచ్చినది. ఆనాడు త్రిమూర్తి స్వరూపుడైన దత్తాత్రేయుడు సన్యాసి రూపమున వారింటికి వచ్చి భిక్ష వేడినాడు. భర్త యింట లేకపోయినను, సుమతి సుమతి గావున నిశ్శంకగా యతిరూపుడైన దత్తభగవానునికి భిక్షనిడినది. అపుడు దత్తుడు నిజరూప దర్శన మొసంగి వరము కోరుకొమ్మనినాడు. సుమతి మీరే నా కుమారునిగ జన్మించునట్లు వరమనుగ్రహింపవలసినదిగా కోరినది. ఆ వరప్రభావముచే ఆ దంపతులకు భాద్రపద శుద్ధ చవితినాడు స్వామి వారింట అవతరించినాడు. పాదములందు శ్రీరేఖ కలిగియుండుటచే శ్రీపాదుడని పేరిడిరి. ఆ శ్రీపాదుని కరస్పర్శచేతను, కృపాదృష్టిచేతను అన్నలిరువురు సంపూర్ణ ఆరోగ్యవంతులైరి. తల్లి అనుమతితో శ్రీపాదులు దత్త భక్తిమార్గమును ప్రచారము చేయుచు

యోగిగా ఉత్తరదిశకు పయనమైనాడు. అట్టి దత్తాంశతో జన్మించిన శ్రీపాదశ్రీవల్లభుడు నడయాడిన పరమ పవిత్రపుణ్య ప్రదేశమీ పిఠాపురము.

కర్ణాటకలోని 'శివమొగ్గా" అను గ్రామమునకు చెందిన సద్గురు శ్రీశ్రీశ్రీ సజ్జనగడ రామస్వామి వారి ప్రోత్సాహ ప్రోద్భలాలఫలితంగా అహర్నిశ ప్రయత్న ఫలంగాను నేటి 'శ్రీపాద వల్లభ మహాసంస్థానము' ఇంతింతై వటుడంతయై అనే రీతిగా దినదినాభివృద్ధి చెందుచున్నదని చెప్పక తప్పదు. సుదూర తీరప్రాంతాల నుండి భక్తజన సందోహము శ్రీపాదుని దర్శించుకొని పునీతులై తరించుచున్నారు.

శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానందస్వామివారిచే పశువులసంత సమీపంలో శ్రీ అనఘాదత్తాలయము ప్రతిష్ఠింపబడి దత్తభక్తులను తరింపజేయుచున్నది. పైన పేర్కొన్న ప్రసిద్ధికెక్కిన ప్రాచీన దేవాలయములతోపాటు ఈ పీఠికాపురమున పెక్కు దేవాలయములున్నవి. నిత్యనైవేద్య పూజాదికములు జరుపబడుచున్న గణపతి దేవాలయం కోటగుమ్మ కూడలివద్ద గలదు. సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం ప్రక్కన, చిన్నమాంబ పార్కువద్ద కూడా గణపతి దేవాలయాలున్నవి.

తులసికోట లేని ఇల్లు, రామమందిర లేని ఊరు ఉండవని పెద్దలంటూ ఉంటారు. మన పిఠాపురమందు సుమారు పది రామాలయములున్నవి. శ్రీ దేవులపల్లి తమ్మన్నశాస్త్రిగారు "అభ్రధునీ సతాభ్రగాత్ర" భరతర్షి జనస్తోత్రా చిరతర కారుణ్యపాత్ర శ్రీ సకలేశా అని స్తుతించిన సకలేశ్వరస్వామి ఆలయం నూకాలమ్మ గుడి ప్రక్కనే గలదు. శైవభక్తుల కోరిక లీడేర్చు కల్పతరువులాంటివాడీ సకలేశ్వరుడు. శ్రీ కుక్కుటేశ్వరస్వామి ఆలయం దగ్గరనే శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాలున్నవి. అగ్రహారంలో శ్రీ సోమేశ్వరాలయమున్నది. శ్రీపాదశ్రీవల్లభ దేవసంస్థాన సమీపాన గల శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయము ప్రాచీనమైనదే. గొల్లపేటలోకూడ కృష్ణమందిరము చోటు చేసుకున్నది.

ఆధునిక కాలములో ప్రసిద్ధికెక్కిన సాయిబాబా మందిరం ప్రధాన రహదారిలో బాబా భక్తులను బ్రోచుచున్నది. రైల్వేస్టేషన్‌కు వెళ్ళేదారిలో గల సాయిబాబా గుడి కూడ చెప్పుకోదగినదే. ఈ ఆలయాలతోపాటు మరికొన్ని చిన్న చిన్న గుడులకాలవాలమై అలరారుచున్నది. మన పీఠికాపురి సీతయ్యగారితోటలో కుక్కపాముగుడి, మార్కెట్టు దగ్గర కోతిగుడి, శిష్టికరణాలవీధిలో శ్రీపురుహూతికాదేవి గుడి, కోటసత్తెమ్మగుడి మున్నగునవి భక్తుల కోరిక లీడేర్చుచున్నవి. పూర్వపు రామాటాకీసు కెదురుగా శ్రీ కుమారస్వామి, శ్రీ అయ్యప్ప దేవాలయము భక్తుల పూజాదికములనందుకొనుచున్నవి.

దేవాలయాతోపాటు మరిడమ్మ, నూకాలమ్మ, గాలిగంగాలమ్మ, దుర్గ, బంగారమ్మ, సత్తెమ్మతల్లి మొదలగు అమ్మవారి ఆలయాలు కూడ ఇచట నున్నవి. కోటలోపల భక్తుల కోరికలను తీర్చే శ్రీ సంతోషిమాత దేవాలయము కూడ ఈ సందర్భముగా చెప్పుకో దగిన దేవళము.

పై దేవ-దేవీమూర్తుల కృపాకటాక్ష వీక్షణాల ప్రసారాలచే పీఠికాపురవాసులందరు ఆధ్యాత్మిక భావనా చింతనలతో పరిఢవిల్లగలరని భగవంతుని ప్రార్థిద్దాం.



# చెలికాని భావన

**ఊటుకూరు కేశవరావు**
ప్రిన్సిపాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, గంగవరం (ఏజెన్సీ)

1990 జూన్ 25వ తేదీన ఉదయం 9 గం॥లకు నేను మొదటిసారిగా సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలోకి అడుగుపెట్టాను. ఎదురుగా దవళ వస్త్రాలతో నిష్కల్మషమైన చిరునవ్వుతో ఒక పెద్దాయన పలకరింపు "బాబూ! ఈ ఊరికి కొత్తగా వచ్చావా? మీది ఏ ఊరు? మీ ఇంటి పేరు ఏమిటి? " అని అడిగారు. ఆయనే ఆ గ్రంథాలయ ఉద్ధారకుడు శ్రీ చెలికాని భావనరావుగారని మాటల్లో తెలిసింది. నేను పనిచేస్తున్న ఆర్.ఆర్.బిహెచ్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీలో కూడా ఆయన సభ్యులు. మిలటరీ డిసిప్లీన్‌తో కళాశాలను నడిపే అప్పటి మా ప్రిన్సిపాల్ శ్రీ వేదాంతం గోపాలచారితో కలసి కళాశాల అభివృద్ధికి నిధులు సేకరించి ఫర్నీచరు, నూతన భవనం నిర్మాణం కావడంలో శ్రీ భావనరావుగారు ఎనలేని కృషి చేశారు. అప్పట్లో సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో ఎన్నో అమూల్యమైన గ్రంథాలు ఉన్నప్పటికీ నిధుల లేమి వల్ల పక్కా భవనం లేక గ్రంథాలు చెదలు పట్టిపోయే పరిస్థితి దాపరించింది. ఎలాగైనా గ్రంథాలయానికి పక్కా భవన నిర్మాణం గావించాలని తన ఆశయాలకు అనుగుణంగా సేవాదృక్పథంతో ఆయన అడుగుజాడల్లో నడిచే యువకులు శ్రీ కొండేపూడి శంకరరావు, సయ్యద్ మొహిద్దీన్, శ్రీ యనమండ్ర సూర్యనారాయణ మొదలగువారితో సమాలోచనలు జరుపుతుండేవారు.

ఆ సమయంలో ఆపద్బాంధవుడిలా మహాదాత శ్రీ బాదం మాధవరావు పిఠాపురం రావడం జరిగింది. అదే సమయంలో యువకులైన తన శిష్యగణంతోపాటు అనుభవజ్ఞులైన పెద్దలు శ్రీ కొత్తెం సుబ్బారావు, డాక్టర్ రెడ్డిగారు, శ్రీ మునగాల భరతుడు, శ్రీ పత్రి రామకృష్ణ మొదలగు వారందరి సలహాతో శ్రీ బాదం మాధవరావు గారిని గ్రంథాలయానికి ఆహ్వానించడం, ఆయన వెంటనే నూతన భవన నిర్మాణానికి నిధులివ్వడం జరిగింది. భావనరావుగారి చిరకాల స్వప్నం నెరవేరి, శ్రీ బాదం మాధవరావుగారి తండ్రిగారైన శ్రీ బాదం అప్పారావుగుప్తా భాగవతార్‌వారి పేరున గ్రంథాలయ నూతన భవన నిర్మాణం పూర్తయింది. శ్రీ చెలికాని భావనరావు గారు గౌరవ అధ్యక్షులుగా, శ్రీ డా॥ రెడ్డిగారు అధ్యక్షులుగా, శ్రీ మునగాల భరతుడు సెక్రటరీగా ఉన్న సమయంలో నేను కూడా పాలకవర్గ సభ్యుడిగా ప్రతి సంవత్సరం జరిగే గ్రంథాలయ వారోత్సవాలలో యువతకు క్విజ్ పోటీలను నిర్వహించే బాధ్యతను నేను విజయవంతంగా నెరవేర్చడం నాకొక గొప్ప అనుభూతి.

శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయానికి చాలాకాలం వరకు గౌరవ అధ్యక్షులుగా ఉన్న శ్రీ బాదం మాధవరావుగారు అధ్యక్ష పదవిని అలంకరించడం ఆనందదాయకం. ఆయన గ్రంథాలయం సామాన్య పాఠకులకు, పండితోత్తములకు, గృహిణులకు, పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే అందరకూ ఉపయోగపడుతూ అభివృద్ధిని సాధిస్తుందని శ్రీ బాదం మాధవరావుగారు సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ ఖ్యాతిని దశదిశల వ్యాపింపజేస్తారని "గ్రంథాలయ శతవార్షికోత్సవ సంచిక" ఆవిష్కరణ సందర్భంగా ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను.



## గ్రంథాలయానికి సప్త మణిహారాలు తాళపత్ర గ్రంథాలు

1915 ఆగష్టులో స్థాపింపబడిన శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం దినదిన ప్రవర్ధమానమై ఆగష్ట్ 2015 నాటికి నూరు వసంతాలు పరిపుష్టి చేసుకుంటున్న శుభ సందర్భాన గ్రంథాలయ స్థాపకులకు, పోషకులకు, పాలకవర్గ సభ్యులకు శుభాభినందనలు. పిఠాపురం పట్టణంలోనే కాక జిల్లాలోనే పేరెన్నికగన్న పుస్తకాలయమిది. శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు రాష్ట్రస్థాయిలో ఎందరో తెలుగు భాషా పరిశోధకులకు, అధ్యాపకులకు, విద్యార్థులకు మార్గదర్శిగా (రిఫరెన్స్ బుక్) వెలుగొందుచున్నది.

ఈ చదువులతల్లి మెడలో మణిహారాల్లాంటి ఏడు తాళపత్ర గ్రంథాలు గ్రంథాలయ విశిష్ఠతను ఇనుమడింప జేయుచున్నవి. కాకినాడలోని జిల్లా గ్రంథాలయం, జిల్లా పురావస్తుశాఖ మ్యూజియంలో తప్ప బయట అరుదుగా కనిపించే తాళపత్రాలు ఈ గ్రంథాలయంలో కొలువై యుండడం పిఠాపురం పరిసర ప్రాంతవాసులకు ఒక వరం. పట్టణంలోగల పాఠశాలల ఉపాధ్యాయులు తమ విద్యార్థులచే వీటిని సందర్శింపజేసి కనుమరుగవుతున్న మన చారిత్రక, సాంస్కృతిక సంపద పట్ల స్ఫూర్తిని కలిగించవలసినదిగా ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేయుచున్నారు.

సుమారు 300–500 సం.లకు పూర్వం నాటి ఏడు తాళపత్ర గ్రంథాలను కొందరు దాతలు ఈ గ్రంథాలయానికి బహూకరించడం జరిగింది. శిథిలావస్థకు చేరుకున్న ఈ అరుదైన గ్రంథరాజములను గుర్తించిన గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి శ్రీ కొండేపూడి శంకరరావు, బౌద్ధ సంస్కృతి పరిశోధనా కేంద్ర పిఠాపురం సర్కిల్ కన్వీనర్ శ్రీ పోతుల శ్రీనివాసు ద్వయం పురావస్తుశాఖ జిల్లా అధికారులను సంప్రదించగా వారు వారం రోజులపాటు శ్రమించి రసాయన ప్రక్రియ గావించి (కెమికల్ ట్రీట్‌మెంట్) శుద్ధిచేసి ఇవ్వగా ది. 27-6-2015న గ్రంథాలయ అధ్యక్షులు శ్రీ బాదం మాధవరావుగారు గ్రంథాలయ కమిటీ, పాత్రికేయ మిత్రుల సమక్షంలో ఒక పండగ వాతావరణంలో వీటిని గ్రంథాలయానికి వచ్చిన ప్రతి పాఠకుడు వీక్షించే విధంగా ప్రత్యేక గాజు పేటికలో భద్రపరచడం జరిగింది. ఈవిధంగా వీటిని మరో 30 సం.ల వరకు చీడ, పీడల నుండి కాపాడవచ్చు.

గ్రంథాలయంలో గల తాళపత్ర గ్రంథాల (Palm Leaf Manuscripts) సంక్షిప్త వివరణ :

**1. కావ్య నాటక అలంకారాలు :** ఇది ప్రస్తుతం యం.ఎ.(తెలుగు) లో ఒక బోధనాంశంగా గలదు. కావ్యనాటక రచనాశైలి, వాటి లక్షణాలు, అలంకారాలు, దృశ్యం, శ్రవణం, అభినయం, సాత్వికం, ఆంగికం, ఆహార్యం, గుదాలంకార, రసాత్మక, శబ్దార్థ పద్యగద్య రచనా ప్రక్రియల గురించిన గ్రంథమిది.



**<u>2. విష్ణుహోమం</u> :** విష్ణుమూర్తిని 1000 నామాలతో కీర్తిస్తూ చేసే అగ్నిహోమం. ముఖ్యంగా దీనిని వైష్ణవులు నిర్వహిస్తారు. ఇది మహాభారతంలోని అనుశాసన పర్వంలో విశదపరచబడి, భీష్మునిచే యుధిష్టరునికి బోధింపబడినది. హోమ నిర్వర్తిత విధివిధానాలు, హోమకర్త, విధులు, పూర్వహోమం కర్మలు, మంత్రోచ్ఛారణ మొ॥గు హోమ క్రతువుల గురించి వర్ణింపబడింది.

**<u>3. పరాయితం (ఉదకశాంతి)</u> :** ఇది ఒక విధమైన పూజ. నామకరణం, చూడకర్మ, విద్యారంభ, వేదారంభ, గృహారంభ, వివాహ, ఉపనయనాది కార్యములందు చేయు పూజ. పూజా ద్రవ్యములతో అలంకరింపబడిన కలశాన్ని గంగాజలంతో నింపి వరుణాది దేవతలను ఆహ్వానిస్తూ పురోహితులు 1441 పంక్తుల సహిత యజుర్వేద మందలి తైత్తరేయ సంహిత, తైత్తరేయ బ్రాహ్మణాల నుండి సంగ్రహింపబడిన మంత్రోచ్ఛారణ మరియు పూజాది కములకు సంబంధించిన గ్రంథ రాజము.

**<u>4. నక్షత్రయిష్ఠి</u> :** ఇది కూడా యజ్ఞయాగాది క్రతువులకు సంబంధించిన తాళపత్రగ్రంథము. ఇది ఒక హోమం. ఇందు షట్‌యిష్ఠ హోమాలు గలవు. సుదర్శనయిష్ఠి, హయగ్రీవ యిష్ఠి, వైనతేయ యిష్ఠి, విశ్వక్షేతు యిష్ఠి, లక్ష్మీనారాయణ యిష్ఠి మరియు నృసింహ యిష్ఠి. హోమాది క్రతువులు, మంత్రోచ్ఛారణ, పూజా విధివిధానాలు ఇందు లిఖింపబడినవి.

**<u>5. అష్టమ రజితములు</u> :** 8 రకాల లోహములను అష్టమ రజితములందురు. అవి స్వర్ణం, రాగి, వెండి, ఇనుము, తగరము, సత్తు, సీసం, కంచు. ధ్వజస్తంభ, ఆలయ నిర్మాణములందు మంత్రోచ్ఛరణలతో అష్టమ రజితములను నిర్మాణ ప్రాంతమందు నిక్షిప్తపరచెదరు. అష్టమ రజితముల లక్షణములు, విశిష్టత, శాంతి ధర్మాలు మొదలగు వాటి గూర్చిన గ్రంథము.

**<u>6. పరాయితము</u> :** ఇందలి విషయములు పఠించవలసియున్నది.

---

**పోతుల శ్రీనివాసు**, రాష్ట్రప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత.
ఆంగ్లభాషోపాధ్యాయులు, జిల్లా పరిషత్ హైస్కూల్, అన్నవరం.
కన్వీనర్ :- బౌద్ధ పరిశోధనా కేంద్రం, పిఠాపురం.



# నేను - నా గ్రంథాలయం

శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంతో నాకు సుమారు 35 సం॥రంల అనుబంధం వుంది. ఈ సుదీర్ఘకాలములో గ్రంథాలయంలో అనేక మార్పులు జరిగినాయి. యీ రోజున యీ గ్రంథాలయం ఉశ్చస్థితిలో ఉండడం నేను చాలా గర్విస్తున్నాను. ఈ గ్రంథాలయం అభివృద్ధిలో ముందంజలో వుంది. నిజంగా యీ గ్రంథాలయం మహిమ గలది అని చెప్పవచ్చు. ఎందుచేతనంటే కష్టకాలంలో, కష్టాలను అధిగమించడం జరిగింది. ఈ గ్రంథాలయం ద్వారా శ్రీ ఆవంత్స సోమసుందర్, శ్రీ చెలికాని భావనరావు, డాక్టర్ కాదులూరి వెంకటరావు, శ్రీ పన్నాల వెంకటాద్రి భట్టశర్మ, శ్రీ చెలికాని వెంకట్రావుగార్లవంటి ప్రముఖ వ్యక్తులతో సాంగత్యం నాకు సమాజంలో మంచిపేరును తెచ్చింది అని ఎంతో గర్వంగా చెబుతాను. సామాన్య వ్యక్తులు అయిన మేము రాష్ట్ర రాజకీయాల వరకు ఈవిధంగా ఎదగడం యీ గ్రంథాలయంవల్లనే. శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం శతవార్షిక ఉత్సవాలు మా హయాంలో జరగడం నిత్యము గుర్తింపు ఉంచవలసిన తీయని మధురస్మృతి. మాకు ఓపిక ఉన్నంత వరకు గ్రంథాలయం సేవలో అభివృద్ధికి, రక్షణకు సదా ఉంటానని హామీ ఇస్తూ.

**సయ్యద్ మొహిద్దీన్**
గ్రంథాలయ కార్యవర్గ సభ్యులు



# శతవసంతాల సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం

మహారాజుగారి కోటలో బ్రహ్మాండమైన గ్రంథాలయము ఉండేది. అందరికి అది అందుబాటులో ఉండేదికాదు. సామాన్య ప్రజలకు అందుబాటులో లేక ఉత్సాహవంతులైన కొందరు యువకులు 1915 లో విద్యానంద గ్రంథాలయమును స్థాపించారు. మరి కొంత కాలము తరువాత మరి కొంతమంది ఔత్సాహికులు 1916వ సంవత్సరములో మరియొక గ్రంథాలయమును స్థాపించారు. అదియే సూర్యరాయ భాండాగారము. ఈ రెండు గ్రంథాలయములు ఒక్కటియై 1922వ సంవత్సరములో శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయముగా వెలసినది. ఇది చాల కాలము గౌరవనీయులైన శ్రీ దామెర సోములబాబుగారి ఇంటి ఆవరణలో ఉండేది. స్వంత భవనము ఏర్పాటు చేయాలని డాక్టర్ తణికెళ్ళ సత్యనారాయణగారు డా॥ ఆవంత్స సోమసుందర్‌గారు, శ్రీ చెలికాని భావనరావుగారు చాలా కృషి చేసారు. పిఠాపురం మహారాజు వారిచే ఏర్పాటు చేయబడిన హరిజన బాలికల వసతి గృహములోనికి యీ గ్రంథాలయమును మార్చడమైనది. సదరు వసతి గృహమును రాజావారి ఆక్షనులో గ్రంథాలయము సొత్తుతోను మరియు గ్రంథాలయాభిమానుల ఆర్థిక సహకారముతోను కొనుగోలు చేయడం జరగడమైనది. ఆవిధంగా గ్రంథాలయమునకు స్వంతభవనము ఏర్పడటము దానికి శ్రీ చెలికాని భావనరావు గారు కార్యదర్శిగా ఉంటునట్లు రిజిష్టరు చేయించినారు. ఈ గ్రంథాలయంలో ప్రబంధాలు, పురాణగ్రంథాలు, పరిశోధన గ్రంథాలు ఎన్నో వున్నాయి. సంస్కృత, ఆంధ్ర ఆంగ్ల భాషలలో అమూల్యము, అలభ్యములైన ఎన్నో ప్రాచీన గ్రంథాలు ఈ గ్రంథాలయములో ఉన్నవి. ఈ గ్రంథాలయములో శ్రీ తణికెళ్ళ సత్యనారాయణగారు, శ్రీ మంత్రాల అచ్యుతరామయ్యగారు, శ్రీ చెరుకుపల్లి రామకృష్ణయ్యగారు, శ్రీ వింజమూరి కృష్ణమూర్తిగారు, శ్రీ మైలవరపు క్రిష్ణమూర్తిగారు, శ్రీ వేపూరు వేణుగోపాలదాసుగారు మొదలైన పెద్దలకు ఈ గ్రంథాలయము ఆశ్రయంగా ఉండెడిది. శ్రీ కురుమెళ్ళ వెంకట్రావుగారు నిత్యము వచ్చెడివారు. సత్కారములు, సన్మానములు మరియు పురాణ కాలక్షేపము చేసెడివారు. శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు, శ్రీ కాటూరు వెంకటేశ్వరరావుగారు మొదలైన పండితులు వచ్చి సాహిత్య కార్యక్రమాలు జరిపేవారు. శ్రీ చెలికాని భావనరావుగారు లైబ్రరీని కంటికి రెప్పలా చూసుకునేవారు. ఒక మిత్రుడు చెప్పినట్లు ఈ గ్రంథాలయము ఒక దేవాలయమైతే శ్రీ భావనరావుగారు ధ్వజస్తంభములాంటివారు. కాలక్రమేణా గ్రంథాలయ భవనము పూర్తిగా జీర్ణావస్థలో పడింది. వర్షము వచ్చినప్పుడు పుస్తకాలు పూర్తిగా తడిచిపోయేవి. అందువల్ల ఏవిధముగానైనా నూతనముగా కాంక్రీటు భవనము నిర్మించాలని శతవిధములుగా ప్రయత్నించారు.

కాని నిరాశ మిగిలింది. అపుడు దాత శ్రీ బాదం మాధవరావుగారు గ్రంథాలయ పరిస్థితిని చూసి వారి తండ్రిగారైన శ్రీ అప్పారావుగుప్తా భావవతార్‌గారి పేరున గ్రంథాలయ భవనము నిర్మించడానికి అంగీకరించారు. దానితోపాటు గ్రంథాలయముపైన సమావేశములు, సాహిత్యకార్యక్రమాలు జరపడానికి శ్రీ సోమసుందర్‌గారు డాక్టర్ వెంకట్రావురెడ్డిగారు, శ్రీ చెలికాని భావనరావుగారి కుటుంబసభ్యులుయొక్క భూరి విరాళములతో పాటు ఇతర పెద్దల ఆర్థిక సహకారముతో అప్పటికే శ్రీ భావనరావుగారు కాలము చేయుటవలన వారిపేరున "శ్రీ చెలికాని భావనరావు సభాసదన్" నిర్మించడం జరిగింది. తదుపరి పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాదుగారి ఆర్థిక సహాయముతో వారి పేరున గ్రంథాలయము ఆవరణలో ఒకవేదిక నిర్మించడం జరిగినది. మరియు శ్రీ సోమసుందర్‌గారి కుమారుడు విజయేంద్ర శాతకర్ణిగారి ఆర్థిక సహకారముతో గ్రంథాలయ ఆవరణలో ఉన్న పాతకట్టడము మార్పుచేసి డాక్టరు సోమసుందర్ సాహిత్య మ్యూజియంగా ఏర్పాటు చేయడమైనది. శ్రీ భావనరావుగారి ద్వారా పూర్వము నిర్మించిన మూడుషాపులు కాకుండా లైబ్రరీ మిగులు సొమ్ముతో, శ్రీ బాదం మాధవరావుగారి ఆర్థిక సహాయంతో ముందు మూడు షాపులను చేర్చి మరో నాలుగు షాపులు నిర్మించడం జరిగింది. ఈ ఏడు షాపులు ద్వారా గ్రంథాలయము నడపడానికి ఆర్థిక పరిపుష్టిని గ్రంథాలయ పాలక కమిటీ చేకూర్చడం జరిగింది. ఈ ఆగష్టులో జరిగే లైబ్రరీ మరియు శ్రీ భావనరావుగార్ల శతవార్షికోత్సవములు జయప్రదంగా జరగాలని, ఈ గ్రంథాలయం ఆచంద్రార్కం వర్ధిల్లాలని మరియు యావన్మంది పాఠకులు, సుఖసంతోషాలతో ఉండాలని నేను ఆకాంక్షిస్తున్నాను.

**గుండ్ర వెంకటరమణ**
గ్రంథాలయ శాశ్వతచందా సభ్యులు



## పిఠాపుర పట్టణంలోని పాతబస్టాండ్‌వద్ద ఉన్న శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం

అవును యిది ఎందరో మహనీయులకు జ్ఞాననిధి. సరస్వతీ దేవాలయంగా భావితరాలకు విజ్ఞానకేంద్రం. అభివృద్ధి పరచడానికి వచ్చే ప్రతి ఒక్కరికి స్వాగత సుమాంజలి. గ్రంథాలయ వ్యవస్థాపక ఆచార్యుడు భావనరావుగారి సాన్నిహిత్యంలో కొన్ని సంఘటనలు జ్ఞప్తికి చేసుకుంటూ

ఆర్.ఆర్.బిహెచ్.ఆర్.ప్రభుత్వ జూనియర్ కాలేజి రైల్వేఫీడర్ రోడ్డువైపు ఆటస్థలం ఆక్రమణ విషయంలో పూర్వ విద్యార్థులుగా అప్పటి జిల్లా కలెక్టరుకు విజ్ఞాపన చేసిన సందర్భంలో కాలేజికి అనుకూలంగా హైకోర్టునుంచి వచ్చిన ఆర్డరు శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ ఆవరణలో చెలికాని భావనరావుగారి సమక్షంలో ప్రెస్ నోట్ ఈనాటికి మరువలేం. పాతభవనం నాల్గుబెంచీలు పాత చెక్క బీరువాల మధ్య పత్రికా సోదరుల సమావేశం. ఎంతో ఉత్సాహం యిటువంటి పోరాటాలపై యువతకు ఆయనిచ్చే ఆశీస్సులు ఎప్పటికి మరువలేనివి.

సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ పోరాట యోధుడు చెలికాని భావనరావు పోరాట పటిమ కావాలి. భావితరాలకు స్పూర్తి. గ్రంథాలయ అభివృద్ధి ఆయన సంకల్పం. శాశ్వత భవనం నిర్మించిన దాత శ్రీ బాదం మాధవరావుగార్కి లైబ్రరీ పాఠకులు ఎప్పటికి విధేయులే.

డా॥ కాదులూరి వెంకట్రావుగారి అధ్యక్షతతో మెంబర్లగా మన అందరి సహకారంతో అభివృద్ధి సేవా కార్యక్రమాలు మరువలేనివి. డా॥ఉమర్‌ఆలీషా గౌరవాధ్యక్షుడుగా విచ్చేసిన సభలో కరెంటు పోయిన వెంటనే పాఠకుల యిబ్బందులు గ్రహించి అడిగిన వెంటనే ఇన్వర్టర్‌ను లైబ్రరీకి యిచ్చిన దాత. లైబ్రరీ పై అంతస్థు చెలికాని భావనరావు సభాసదన్ నిర్మాణంలో దాతగా కాకపోయిన సేవాభావంతో కష్టించి పనిచేసిన శ్రమ ఆనందాన్ని యిస్తోంది.


యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కళావేదిక కావాలి అనేక సాంస్కృతిక విద్యాకార్యక్రమాలకు వేదిక నిర్మాణ సహకారంలో పాలుపంచుకొన్న సోదరులు ఎప్పటికి అపూర్వ సోదరులు. కమిటీసభ్యుడుగా గత 10 సం॥ల నుంచి సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ అనుబంధం ఎప్పటికి విడదీయ లేనిది.

కార్యదర్శి కావాలి మార్గదర్శి మనముందున్న పెద్దలే మన అందరకు మార్గదర్శకులు.

గ్రంథాలయ అభివృద్ధికి యువతీ యువకులారా సహకరించండి.

అందరం కలసి శ్రమిద్దాం. కృషితో నాస్తి దుర్భిక్షం అని ఎలుగెత్తి చాటుదాం.

**యనమండ్ర సూర్యనారాయణ(వై.యస్.),బి.ఎ.బిఇడి.**
గ్రంథాలయ మాజీ కార్యవర్గసభ్యుడు, మొబైల్ : 9848823898



# గ్రంథాలయం ఒక దేవాలయం

దేవాలయం, విద్యాలయం, గ్రంథాలయం ఈ మూడు ఆలయాలు ప్రతి ఊరిలోను ముఖ్యంగా ఉండవలసినవి అని పెద్దలు చెపుతూ ఉంటారు. దేవాలయం భక్తిని, సంస్కారాన్ని, సంస్కృతిని పెంచుతుంది. విద్యాలయం విద్యను బోధిస్తుంది. గ్రంథాలయం జ్ఞానాన్ని పెంచుతుంది. ఈ మూడు ఉన్నప్పటికీ మనిషికి పరిపూర్ణమైన వ్యక్తిత్వం ఏర్పడటానికి అవకాశం ఉంటుంది.

మహా పుణ్యక్షేత్రమై ఎందరో మహాకవులకు, పండితులకు, కళాకారులకు నిలయమైన పిఠాపురంలో మహారాజావారి పేరున శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం నూరు వసంతాలు పూర్తి చేసుకొని చదువరులకు జ్ఞానాన్ని పంచిపెడుతూ ముందుకు సాగుతున్న ఈ జ్ఞాననిధికి అభినందనలు. ఇది మన తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం. తెలుగుజాతికి ఒక కీర్తి కిరీటం. ముఖ్యంగా శ్రీ చెలికాని భావనరావుగారు ఈ గ్రంథాలయ అభివృద్ధికి చేసిన సేవ వర్ణనాతీతం. వజ్రాయుధ కవి, గురువర్యులు శ్రీ ఆవంత్స సోమసుందర్, శ్రీ బాదం మాధవరావు, డా॥ వెంకట్రావు మరియు కార్యవర్గ సభ్యుల సేవ అనంతం, అభినందనీయం.

సరస్వతీదేవికి ఎక్కువగా దేవాలయాలు ఉండవని అనుకుంటాము. ఆవిడ కొలువైయుండేది దేవాలయాల్లో కాదు విద్యాలయాల్లోను, గ్రంథాలయాల్లోను అని మనం గ్రహించాలి. అందువలన నూరు వసంతాలు పూర్తి చేసుకున్న మన శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం పురాతనమైన సరస్వతీ దేవాలయాల్లో ఒకటిగా మనం పరిగణించాలి. పిఠాపురం వచ్చిన ఏ ఒక్క పండితుడూ కూడా శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయాన్ని దర్శించకుండా వెళ్ళడమనేది జరుగదు. ఎక్కడెక్కడినుండో ఎంతోమంది విద్యార్థులు, పెద్దలు, కవులు, పండితులు ఎక్కడ దొరకని అపురూపమైన గ్రంథాల కొరకు ఈ గ్రంథాలయానికి వచ్చి వాటిని చదివి, ఆకళింపు చేసుకొని కాపీలు తీసుకొని అనేక పరిశోధనలను కూడా చేసియుండటం యీ గ్రంథాలయం గొప్పతనాన్ని చాటుతుంది. కొన్ని తాళపత్ర గ్రంథాలు కూడ ఇక్కడ ఉండడం విశేషం.

శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం జ్ఞాన సంపాదనకు తరగని బంగారు గనిలాంటిది. తీసుకొన్న కొలది వస్తూనే ఉంటుంది. స్థానికులకు ఇది గొప్ప వరం. ఉపయోగించుకోవాలి బాగా యీ తరం. అంతేకాకుండా యీ గ్రంథాలయం ప్రతి ఏటా బాలబాలికలకు వ్యాసరచన పోటీలు, పద్యాలు పోటీలు, వక్తృత్వ పోటీలు అనేకం నిర్వహించి చిన్నారులలోని విజ్ఞాన వికాసాన్ని వెలికితీసి వారికి బహుమతులిచ్చి ప్రోత్సహించడ అభినందనీయం. ఎందరెందరో తెలుగు కథలను, రచయితలను, పండితులను ఆహ్వానించి వారిచే ఉపన్యాసములు ఇప్పించి, వారిని యధోచితంగా సత్కరించి పంపించడం యీ గ్రంథాలయం గొప్పదనం, సంస్కారం. ఎందరో మహానుభావుల సంకల్పబలంతో, కృషితో నిస్వార్థతతో, సేవాభావంతో నిర్విఘ్నంగా సహాయ సహకారములందించిన పెద్దలకు, కొనసాగిస్తున్న కార్యవర్గ సభ్యులందరికి ప్రణామములు.

ఈ గ్రంథాలయమునకు ప్రముఖులు, ప్రభుత్వము అన్నివిధాల సహాయ సంపత్తులను అందజేసి సహకరించాలని ఆశిస్తున్నాను.

**గట్టి శ్రీకృష్ణదేవరాయ వేంకట్రావు,**
సంగీత సాహిత్య అభిమాని, పిఠాపురం.

# పిఠాపురంలోని శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ వైభవం

మన జాతీయ పురుజ్జీవన ఉద్యమంలో గ్రంథాలయ ఉద్యమానికి ఎంతో ప్రాముఖ్యత వుంది. ఆ ఉద్యమ ప్రభావంతో దేశభక్తులు కొంతమంది ప్రజల నుండి పుస్తకాలు సేకరించి, 16-03-1915న పిఠాపురం 'విద్యానంద పుస్తక భాండాగారము' అనే పేరుతో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేసారు. తదుపరి ఏడాది పిఠాపురం మహారాజావారి విధేయులు కొంతమంది 'శ్రీ సూర్యరాయ పుస్తక భాండాగారము' పేరుతో మరొక భాండాగారము ఏర్పాటు చేశారు.

గ్రంథాలయ ఉద్యమఛాయల్లో ఈ రెండు గ్రంథాలయాలు విడివిడిగా పనిచేయడం కంటే కలసి ఒకటిగా ఏర్పడితే ఒక మంచి గ్రంథాలయంగా రూపుదిద్దుకొంటుందని అప్పటి పెద్దలు భావించారు. దాని ఫలితంగా ఆ పెద్దల నిర్ణయం మేరకు రెండు గ్రంథాలయాలు కలసి 'శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం' గా ఏర్పడ్డాయి. స్థానిక ప్రజలు సోములబాబుగారుగా పిలిచే శ్రీ దామెర స్వాములబాబుగారి ఇంట్లో ఎక్కువకాలం కొనసాగింది. తదుపరి నగర సంచారం చేస్తూ రెండు మూడు ఇళ్ళు మారింది.

శ్రీ మలిరెడ్డి వెంకటరాయుడు, శ్రీ వేపూరి గోపాలదాసుగారు, శ్రీరంగనాయకులుగారి సంరక్షణలో 30 సం.ల ప్రాయానికి వచ్చింది. పాఠకుల సంఖ్య, సభ్యుల సంఖ్య పుస్తకాల సంఖ్య విశేషంగా పెరిగింది. ప్రాతఃస్మరణీయమైన వారి సేవల గురించి ఎంత చెప్పినా, ఎంత వ్రాసినా తక్కువే అవుతుంది. గ్రంథాలయానికి 1942 లో స్వస్థలం సమకూర్చారు. ఇందుకు డాక్టర్ తనికెళ్ళ సత్యనారాయణ, చెలికాని భావనరావుగారు, ఆవంత్స సోమసుందర్ కారకులు. 1944 లో కార్యవర్గం ఎన్నుకోబడిన తరువాత శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం క్రొత్తరూపు సంతరించుకుంది. వారి పట్టుదల, దీక్షాదక్షత వల్ల ఇప్పుడు వున్న పాతబస్‌స్టాండ్ దగ్గరలోని స్థలంలోకి గ్రంథాలయం వచ్చింది. కృష్ణశాస్త్రిగారు, విశ్వనాథ సత్యనారాయణగారు, సి. నారాయణరెడ్డిగారు, ఆరుద్ర, మధునాపంతుల సత్యనారాయణగారు, మల్లంపల్లి సోమశేఖరశర్మగారు మొదలైన ప్రముఖులను సందర్భానుసారంగా ఆహ్వానించి, సన్మానించి వారి అమృత సందేశాలతో సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ పాఠకలోకం పరవశించి పోయింది.

1975 లో (60వ ఏట) వజ్రోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీ పాతూరి నాగభూషణం, ఎమ్. ఆర్. అప్పారావు, శ్రీభాష్యం అప్పలాచార్యులు, వెంపరాల సూర్యనారాయణశాస్త్రి మొదలైన ప్రముఖులు ఆ ఉత్సవంతో పాల్గొన్నారు. శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో 18 సం॥రంలు గ్రంథపాలకుడుగా పనిచేసిన సేవా దృక్పథంతో చక్కటి పుస్తకాల కేటలాగ్ తయారుచేసిన

శ్రీ వేణుం శ్రీనివాసరావు సేవలు ఈ గ్రంథాలయానికి అమూల్యమైనవి. ప్రముఖ రచయితలు తాము వ్రాసిన పుస్తకం కాపీ తమ తగ్గర వుంటుందనే ధీమా వారికి వుండేదని, వారి కోరిక మేరకు ఆ పుస్తకం ఫొటోస్టాట్ కాపీ ఇస్తే రచయిత ఆనందించిన సందర్భాలు ఎన్నోవున్నాయని వేణుం శ్రీనివాసరావు ఇప్పటికీ చెబుతారు.

2000 సం॥రంలో పాత భవనాలు శిథిలమవడంతో పుస్తకాల సంరక్షణ పెనుభారంగా మారింది. శ్రీ బాదం మాధవరావుగారు ముందుకు వచ్చి చక్కని భవనం నిర్మించారు. ఆవంత్స సోమసుందర్, చెలికాని భావనరావు, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌గారు మొదలైన దాతల విరాళాలతో సాహితీ ప్రేమికులకు చక్కటి భవనాలు, వేదికలు, సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రస్తుతం బాదం అప్పారావుగుప్తా భాగవతార్ స్మారక భవనంలో ఈ గ్రంథాలయం శతవసంతాలు పూర్తి చేసుకొంటున్న గ్రంథాలయమునకు నవజీవనము ఇచ్చిన ప్రస్తుత గ్రంథాలయ కమిటీవారు అభినందనీయులు.

**రచన: చెరుకుపల్లి రామమూర్తి, యం.కాం.**
విశ్రాంత లెక్చరర్



# బాదం మాధవీయం
(It's a way of Life)

మనసు మానవత్వం వైపు
అడుగు అభ్యుదయంవైపు
ఆలోచన సమాజం వైపు
మీ ప్రేమ, అభిమానం మా అందరివైపు
ప్రాచీన కళల పరిమళం
సాహితీ నందనవనం
సంగీత సమాహారం
వెరసి మీ జీవన పథం
దేవాలయం, గ్రంథాలయం
చదువుల తల్లి నిలయం
అన్నిటా మీ విరాళం
అందుకోండి మా వందనం
మహాత్ముల సాంగత్యం
మా గతజన్మల పుణ్యఫలం
చెప్పటానికి భవనదాత
నిజానికి మా స్ఫూర్తిప్రదాత
జీర్ణావస్థకు చేరిన గ్రంథాలయం
అది నిలబెట్టిన మీ ఘనకార్యం
నిజానికిది పిఠాపురం భవితవ్యం
అంజలి ఘటించేందుకే ఈ కవితాగానం

(A Thanks giving to Sri B.M.Rao, Chairman, Abhyudaya Foundation)

సేవాతత్పురునికి అక్షరాభినందనలతో

---

**కోరుమిల్లి లక్ష్మీదేవి**, ఇంగ్లీష్ అసిస్టెంట్,
P.R.G.Girls' High School, Kakinada.

# MISS UNIVERSE



She stood on the policy giving is living
So she makes up her hands with gloves of giving

She makes up her voice with lots of prayer
Such that it looks beautiful

She adds smile to her lips which resembles a just born baby
She makes up her eyes with lots of kindness

She even makes up her dress with simplicity and motherhood
As she carries a lots of humanity in her soul and service


Mother Teresa is considered as **"MISS UNIVERSE"**

**V.MOHANA MADHURI**
D/o. VOOTUKURI KESHAVARAO
III B.A., P.R.G.DEGREE COLLEGE(A)
KAKINADA.

# "శ్రీ సూర్యరాయ విద్యానంద" తో - నా బంధం

**-బి.రత్నం**

పిఠాపురం తాలూకా విరవాడ వాస్తవ్యులు కీ॥శే॥ బారుకుల వెంకటరెడ్డి, జోగమ్మల కనిష్ఠ కుమారుడైన కీ॥శే॥ బారుకుల ముసలయ్య పాములమ్మ (కరుణమ్మ) దంపతుల కుమారుడైన నాకు పిఠాపురం పట్టణంతో అతి చిన్న వయస్సునుండి అనుబంధం ఉన్నా గాని 1979-80 లో ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ హైస్కూల్ విభాగనందు 8వ తరగతిలో చేరిన నాటినుండి గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా నిర్వహించే వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో పన్నాల భట్టశర్మగారి కుమార్తె నా తరగతి సహచర విద్యార్థిని పద్మశ్రీ తదితరులలో తలపడుట ద్వారా రాష్ట్రస్థాయి 3వ ప్రముఖ పురాతన గ్రంథాలయమైన శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంతో పరిచయం ఏర్పడింది. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రేమానందం మాష్టారు 8వ తరగతి నుండే ప్రతీరోజు దినపత్రికల్లోని వార్తను నోట్‌బుక్‌లో వ్రాసుకుని వెళ్ళే అలవాటు చేసియున్నారు. ఆంధ్రప్రభ కీ॥శే॥ కొప్పిశెట్టి సత్యనారాయణగారి మైక్‌సర్వీస్, కోటగుమ్మంవద్ద, ఆంధ్రపత్రికలోని వార్తలను శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం నుండి సేకరించుట జరిగేది. నేను 1983 సం॥లో ఇంటర్మీడియట్‌లో ఉండగా ఎ.ఐ.ఎస్.ఎఫ్.లో చేరుట ద్వారా సి.పి.ఐ. నాయకులు ప్రముఖ కవి డా॥ ఆవంత్స సోమసుందర్‌గారితో సాన్నిహిత్యం 1988 సం॥లో శ్రీ సూర్యారాయ విద్యానంద గ్రంథాలయంలో నెహ్రూ యువకేంద్ర సమన్వయకర్త శ్రీ పి.దొరస్వామినాయుడుగారిచే ఏర్పాటు చేయబడిన "యువ నాయకత్వ" శిక్షణా శిబిరం ద్వారా కొండేపూడి శంకర్రావు తదితర యువనేతలతో సహవాసం పెరిగింది. స్వామి అగ్నివేష్, సహచరుడైన డా॥ మాడభూషి భావనాచారిగారి సాహసం, వావిలాల గోపాలకృష్ణయ్యగారి వంటి ఉద్దండుల ఉపన్యాసాలను విన్నది మన సూర్యరాయలోనే. నటరాజ రామకృష్ణగారి శిష్యులు కళాకృష్ణగారిచే థియేటర్‌నందు నృత్యప్రదర్శన ద్వారా వచ్చిన సొమ్ముతో మొదటగా 3 షాపులు కట్టించి వాటి నుండి వచ్చే అద్దెతో గ్రంథాలయ పోషణకు పూనుకొన్న కాలంలో ఎ.యు.లో ఎమ్.కామ్.బి.ఎల్. పూర్తిచేసి ఎ.పి.పి.ఎస్.సి. గ్రూప్-2ఎ ద్వారా 1995 ఆగష్టు నెలలో పంచాయితీ ఎగ్జిక్యూటివ్ అధికారిగా చేరుటలో పిఠాపురం శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం, కీ॥శే॥ చెలికాని భావనరావుగారి తోడ్పాటు మరువలేనిది. మహాదాత గౌ॥ పూజ్యానీయులు బాదం మాధవరావుగారి సహకారంతో గ్రంథాలయం ఈ రూపాన నిలుచుట ఎంతో ఆనందదాయకం. శ్రీ సూర్యరాయం విద్యానంద గ్రంథాలయం శతజయంతి ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. గవర్నమెంట్ కాలేజ్ శతజయంతి, చెలికాని భావనరావు శతజయంతులు 2015 కావడం విశేషమైతే 2015 సం॥ నుండి విద్యార్థుల కొరకు పోటీ పరీక్షల విభాగం ఏర్పాటు అత్యంత ప్రశంశనీయం. ఈ గ్రంథాలయ విద్యార్థులు ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్. వంటి ఉన్నతస్థానానికి ఎదిగి మన పిఠాపురానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చుటకు, గ్రంథాలయ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని నా విన్నపం. ఎ.పి.దళిత ఉద్యమ ఆదిసారధులు డా॥ అంబేద్కర్ శిష్యులు నందనహరి, బొజ్జా అప్పలస్వామి వంటివారు పిఠాపురం రాజావారి సంస్థానం నుండే ఓనమాలు నేర్చుకున్నారనేది నిర్వివాదాంశం అందుకే నా పిఠాపురం అంటే మరింత మక్కువ. ఈ గ్రంథాలయ రథసారథులైన కమిటీ సభ్యులు అందరికీ ధన్యవాదములతో......



## పురాతన గ్రంథాలయంలో నేను

“ చిరిగిన చొక్కానైనా తొడుక్కో పుస్తకం కొని చదువుకో” అన్నమాటలు ఎవరివో కావు వితంతు పునర్వివాహ ఉద్యమకర్త శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారివి. నిజంగా అవి అక్షరసత్యములు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పిఠాపురంలో వున్న పురాతన గ్రంథాలయం శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం. యీ గ్రంథాలయంలో నేను సుమారు 11 సం॥రంల నుండి లైబ్రేరియన్‌గా పనిచేయుచున్నాను. రాష్ట్రంలో ఉన్న పురాతన గ్రంథాలయాలలో యిది ఒక పురాతన గ్రంథాలయం. ఎక్కడా దొరకని విలువైన అతి ప్రాచీన గ్రంథములు యిందులో వున్నవి. తాళపత్ర గ్రంథములు కూడా వున్నవి. యీ గ్రంథాలయం పట్టణం నడిబొడ్డున అందరికి అందుబాటులో వుండి చదవరులకు అనేక విధములుగా ఉపయోగపడచున్నది. ఈ మధ్యకాలంలో నిరుద్యో పట్టభద్రులకు ఉద్యోగములు పొందుటకు ఉపయోగపడు పోటీపరీక్షల విభాగము ఏర్పాటు చేయడమైనది. వారికి చదువుకోవడానికి అన్ని సదుపాయములు అధ్యక్ష కార్యవర్గమువారు కల్పించియున్నారు. యీ గ్రంథాలయంలో రాష్ట్రం నలుమూలలనుండి డాక్టరేట్‌లు చేయుటకు సందర్శకులు వచ్చుచున్నారు. వారికి అవసరమైన గ్రంథములు సమకూర్చుచున్నాను. సాహిత్య గోష్ఠులు, కవిసమ్మేళనములు, సభలు మొదలగు కార్యక్రమములు జరుగుచున్నవి. అధ్యక్ష, కార్యవర్గ సలహాలు, సూచనల ప్రకారం నడుచుకుంటూ చదువరులకు నా శక్తివంచన లేకుండా సేవలు అందిస్తున్నాను. యిటువంటి గ్రంథాలయంలో పనిచేయడం నా పూర్వజన్మ సుకృతం. ఇలాంటి పురాతన గ్రంథాలయం శతవసంతాలు పూర్తిచేసుకుని శతవార్షికోత్సవాలలో నేను పాలుపంచుకోవడం నా అదృష్టం.

**మల్యాల శేషశ్రీనివాసరావు,**
శ్రీ సూ.వి.గ్రంథాలయ ప్రస్తుత లైబ్రేరియన్
పిఠాపురం.



# శతవసంతాల గ్రంథాలయంతో నా అనుబంధం

"గ్రంథ నిలయంబు లేని స్వర్గం కన్న గ్రంథ నిలయంబు వున్న నరకం మిన్న" యీ గ్రంథాలయమునకు ఆనుకుని వున్న వీధిలోనే నా నివాసము. నిజానికి నేను పెరిగిన వాతావరణం చాలా అనాగరికమైనది. అలాంటి మార్గం నుండి యీ గ్రంథాలయం ఒడిలోకి చేరి సుమారు 18 సంవత్సరాలు గ్రంథపాలకుడుగా(లైబ్రేరియన్)గా పనిచేయడం జరిగినది. ప్రతీ వ్యక్తికి దేవాలయం ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ, విద్యాలయం విద్యను పెంచితే గ్రంథాలయం మాత్రం మత ప్రమేయం లేకుండా అన్ని వర్గాలవారికి వెలకట్టలేని, రుసుములేని జ్ఞాన సంపదను అందిస్తుంది. ఆవిధంగా యీ గ్రంథాలయం ద్వారా అనాగరిక పరిస్థితులనుండి నాగరిక ప్రపంచంలోనికి అడుగు పెట్టడానికి నాకు ఎంతో దోహదపడింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యీ పిఠాపురంలో ఇలాంటి పురాతన గ్రంథాలయం ఉండడం మనందరి పూర్వజన్మ సుకృతం. నన్ను మంచిపౌరుడిగా తీర్చిదిద్దిన శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం శతవసంతాలు జరుపుకుంటున్న తరుణంలో నా జ్ఞానగనికి శతకోటివందనములు. ఈ గ్రంథాలయంతో నాకు 10 సం॥రంలు వయస్సు నుండి పరిచయం ఉంది. ఆ రోజులలో కాకర్ల వీరరాఘవులుగారి తండ్రిగారైన డ్రాయింగ్‌మాష్టారు ఈ గ్రంథాలయములో పనిచేసేవారు. చదువుకోవడానికి మంచి మంచి పుస్తకాలు యిచ్చేవారు. ఈ గ్రంథాలయంలో దేవులపల్లి కృష్ణశాస్త్రి వంటి మహాకవుల సభలు, అష్టావధానాలు, శతావధానాలు, పురాణపండితుల ఇష్టాగోష్టులు జరుగుతుండేవి.

1987 సం॥రంలో యీ గ్రంథాలయంలో లైబ్రేరియన్‌గా చేరడం జరిగింది. పూజ్యులు, నా గురువర్యులు అయిన శ్రీ చెలికాని భావనరావుగారు, శ్రీ రేగిళ్ళ సుబ్బారావుగారు, వజ్రాయుధ ఖండకావ్య సృష్టికర్త, సరస్వతీ పుత్రులు అయిన ప్రముఖ అభ్యుదయ కవి శ్రీ ఆవంత్స సోమసుందర్, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ మాడభాషి భావనాచారి, శతాధిక వృద్ధులు శ్రీ సత్యవోలు సూర్యప్రకాశరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కాదులూరి వెంకట్రావుగార్లతో పరిచయం యిప్పటికి మరువలేనిది. వావిలాల గోపాలకృష్ణయ్య, ప్రముఖ కవి డా॥ ఆరుద్ర నటరాజ రామకృష్ణ, కళాకృష్ణ గార్లతో పరిచయ భాగ్యం యిప్పటికీ కళ్లముందు కదులాడుతున్నది. ఇలాంటి జ్ఞానదేవతగూర్చిన అనుభవాలు ఎన్ని రాసినా పుంఖానుపుంఖానులుగా పుడుతూనే ఉంటాయి. గ్రంథాలయ మిత్రులు, సోదరులు శంకరరావుగారు, మొహిద్దీన్‌గారు గ్రంథాలయాన్ని ఏవిధంగా పరిరక్షించాలో వారిచ్చే సలహాలు, సూచనలు ఎంతో విలువైనవి. నేను పనిచేసే రోజులలో గ్రంథాలయంలో ఉన్న గ్రంథాల


అమరిక సక్రమ పద్ధతిలో లేక విద్యార్థులు, స్కాలర్స్ చాలా ఇబ్బందులు పడేవారు. నేను లైబ్రేరియన్ డిగ్రీ చేసి గ్రంథాలయంలో వున్న గ్రంథములన్ని క్రమపద్ధతిలో అమర్చి, వాటి సంరక్షణా బాధ్యత చేపట్టి గ్రంథాలయ కార్యవర్గం సహకారంతో మూడు సంవత్సరాలు నిరాఘాటంగా కష్టపడి పుస్తకాలను అంశాలవారీగా విభజించి కేటలాగులు, రిజిష్టర్లు చేతివ్రాతతో రాయడం జరిగింది. వాటి సహాయంతో యితర జిల్లాలనుండి డాక్టరేట్ చేయుటకు వచ్చినవారికి కావలసిన అమూల్యగ్రంథాలను జిరాక్స్ తీయించి యివ్వడం జరిగేది. వారికందించే సేవలు గురించి వారు ఉత్తరాలద్వారా చూపించే అభిమానము, ప్రశంసలు యిప్పటికీ గుర్తుగానే ఉన్నవి. యీ గ్రంథాలయంలో యీనాటికీ ఆ పుస్తకాల కేటలాగులు ఎంతో ఉపయోగపడుచున్నవి.

శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ భవనమును పునరుద్ధరించి ఉదారముగా నూతన భవనమును నిర్మించి యిచ్చిన వితరణశీలి శ్రీ బాదం మాధవరావుగారికి, గ్రంథాలయంను యింత అభివృద్ధిపథంలో నడుపుతున్న కార్యవర్గమునకు కృతజ్ఞతలు.

1915 సం॥రంలో ఆవిర్భవించిన శ్రీ సూ.వి.గ్రంథాలయం, అదే సంవత్సరంలో జన్మించిన గురువర్యులు భావనరావుగారు, అదే సంవత్సరంలో ఆవిర్భవించిన నేను చదివిన ఆర్.ఆర్.బిహెచ్.ఆర్.ప్రభుత్వ హైస్కూలుకు శతవసంతాల అభినందనలు తెలియజేసుకుంటూ విధేయతతో....

**వేణుం శ్రీనివాసరావు,** B.Com., B.L.I.Sc.,
శ్రీ సూ.వి.గ్రంథాలయ పూర్వ లైబ్రేరియన్
గ్రంథాలయ నిత్య అభిమాని, పిఠాపురం.

# గ్రంథాలయమే సరస్వతిదేవి దేవాలయం



మహాపుణ్యక్షేత్రము పిఠాపురంలో దక్షిణకాశీగా పేరుగాంచిన గయక్షేత్రము. గయాక్షేత్రములలో ఒక్కటిగా పాదగయ క్షేత్రము. ఈ క్షేత్రములో శివుడు(కుక్కుటేశ్వరుడు)గా శక్తిపీఠములలో 10వ శక్తిపీఠం శ్రీ పురుహూతికామాత భారతదేశంలోగల స్వయంభూవిగ్రహంగల దత్తాత్రేయుడు క్షేత్రము. దత్తాత్రేయుడు ప్రథమ అవతారము శ్రీపాద వల్లభుడు మహాసంస్థానం. పంచమాధవులలో ఒకటి శ్రీకుంతీమాధవస్వామి. ఇంక అనేక దేవాలయములు గల మహాపుణ్యక్షేత్రముగల పిఠాపురంలో మన శ్రీ సూర్యారాయ విద్యానంద గ్రంథాలయం పురాతనమైన జ్ఞాన సరస్వతీదేవి దేవాలయంగా మనం పరిగణించాలి. మన పిఠాపురంనుంచి ఎందరో మహాకవులకు, పండితులకు, కళాకారులకు నిలయమైవున్నది. మన పిఠాపురంలో శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం నూరు వసంతాలు పూర్తి చేసుకుని ఎందరికో చదువును, జ్ఞానాన్ని పంచిపెడుతూ ముందుకు సాగుతున్న ఈ జ్ఞానమందిరమునకు అభివందనములు. ఇది పిఠాపురం వాస్తవ్యులకేగాక మన తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం, కీర్తి. మన గ్రంథాలయానికి వచ్చిన పండితులు, కవులు, కళాకారులు, పెద్దలు, విద్యార్థులకు ఎక్కడా దొరకని అపురూపమైన గ్రంథాలు, పుస్తకాలు చదివి వాటి కాపీలు జిరాక్స్‌లు తీసుకొని వెళతారు. కొన్ని తాళపత్రగ్రంథాలు కూడా ఇక్కడ ఉండడం విశేషం. అందుకే ఈ గ్రంథాలయంలో ప్రత్యేకంగా ఒక భవనంలో నిరుద్యోగులకు కాంపిటేటివ్ సెల్ ప్రారంభించడం జరిగింది. దీనిని అందరూ ఉపయోగించుకుని ఉన్నతమైన స్థాయికి వెళ్ళాలని కోరుతున్నాము. నాకు ఈ గ్రంథాలయంతో 20 సం॥రంలు సంబంధం ఉన్నది. నాకు తెలిసినపుడు చెలికాని భావనరావుగారి ఆధ్వర్యంలో నడుస్తున్నది. అప్పటి కార్యవర్గంలో శంకరరావుగారు, భరతుడుగారు, మొహిద్దీన్‌గారు, పత్రి రామకృష్ణగారు, నాగభూషణంగార్లు ఉన్న అనుబంధంవలన శంకరరావుగారివలన నేను ఈ గ్రంథాలయం కార్యవర్గ సభ్యుడిగా ఉన్నాను. నేను ఈ గ్రంథాలయం నూరు వసంతాల కార్యక్రమంలో కార్యవర్గ సభ్యుడిగా ఉండడం నాకు చాలా గర్వకారణంగా ఉన్నది. ఎందరో మహానుభావుల సంకల్పబలంతో, కృషితో నిస్వార్థతతో సేవా భావంతో నిర్విఘ్నంగా సహాయ సహకారములందించిన పెద్దలకు, మా కార్యవర్గ సభ్యులందరికి ధన్యవాదములు. ఈ గ్రంథాలయంకు ప్రముఖులు, పెద్దలు, ప్రభుత్వము అన్నివిధాలా సహాయ సంపత్తులను అందజేసి సహకరించాలని ఆశిస్తున్నాను.

**కండిపిల్లి వెంకటరమణ**

గ్రంథాలయ కార్యవర్గ సభ్యులు, పిఠాపురం.

# శాశ్వత గురువు

**ర్యాలి ప్రసాద్**, గ్రంథాలయ అభిమాని

నా బాల్యానికి పసితనాన్నిచ్చిన
అక్షర క్రీడావనమిది

పడిపోయిన పాతబంగాళా పెంకుటింటిలో
వర్షంలో కరిగిన గోడల మట్టి
పుస్తకాలను శుద్ధి చేస్తున్నట్లుండేది

ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా ఎన్నితరాలకు
విజ్ఞానాన్నిచ్చిందో శిథిలమైన
సంపుటాలు ఋజువు చేసేవి

రాజావారు నిర్మించిన సూర్యరాయాంధ్ర నిఘంటువు
అద్దాల బీరువానుండి జ్ఞానకిరణాలను వెదజల్లేది
అప్పుడప్పుడూ
చెలికానీ, సత్యవోలూ పసిపిల్లలై
గిల్లికజ్జాలు పెట్టుకోవడమూ
బారిష్టర్ పార్వతీశం ప్రయాణపు కబుర్లతో
మొక్కపాటి సభల్లో వెనుక వరుసలో నుండి
“భట్టు” వేసే ఛలోక్తులూ
ప్రపంచీకరణ పాపమింకా
ఈ నేలను తాకని రోజులను
ఎప్పటికీ మరువలేము కదా !
ఈ బెంచీల మీదనే కూర్చుని
నటరాజ రామకృష్ణ నాట్యానికి మెరుగులు దిద్దిందీ,
పెండ్యాల సత్యభామనూ భామాకలాపాన్నీ
విశ్వవ్యాపితం చేసిందీ యిక్కడే !
జ్ఞానం కోసం మనసు ఆకలి శబ్దం చేసినపుడు
నా పాదాలు వెదికేది యిక్కడివే
అప్పటికీ, యిప్పటికీ యిదే నా గురువు
ఈ అరలే నా జ్ఞాపకాల భాండాగారాలు
అజ్ఞానం నుండి విజ్ఞానంవైపు నడిపే
ఈ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం
ఆధునిక భారత నిర్మాణంలో నేపథ్యగానం.



# పీఠికాపుర ప్రాచీన గ్రంథాలయం

"చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కాని, ఒక మంచి పుస్తకం కొనుక్కో" అని తెలుబాస వినిపించే సుద్ధి. "పుస్తకం హస్తభూషణమ్" అని, సంస్కృతం చెప్పే ఆర్యోక్తి. ఇలాంటి సూక్తులెన్నో పుస్తకాల ప్రాముఖ్యాన్ని, ప్రాశస్త్యాన్ని వివరించేవిగా గమనించాలి. తరతరాల విజ్ఞాన సంపదను అందించేవే గ్రంథాలు. అట్టి గ్రంథాలున్న ఆలయమే గ్రంథాలయము. సాధారణంగా పవిత్ర స్థలమని చెప్పడానికి "ఆలయం" అనే పదం వాడతాం. భారతీయుల దృష్టిలో చదువుల తల్లి సరస్వతి. పుస్తకాలంటే సరస్వతీదేవితో సమానమని మనవారి భావన. అంతేకాదు సరస్వతీదేవి "వీణా పుస్తక ధారిణి" కదా! కావున గ్రంథాలయాలు అంటే సరస్వతీదేవిని ఆరాధించే మందిరాలుగా చెప్పుకోవచ్చు. గ్రంథాలయాధికారి దేవాలయంలోని పూజారివంటివాడు. పాఠకులు భక్తులు.

తెల్లకాగితములు లేని పూర్వకాలములో గంటమనెడు సాధనముతో తాటియాకులపై వ్రాసి, వ్రాసిన ఆ పత్రములు చెదరిపోకుండ ముడివైచి భద్రపరచెడివారు. అందువలన ఆ తాటియాకుల కట్టలకు గ్రంథములనెడి పేరు వచ్చినది. గ్రంధి యనగా "ముడి" అని అర్థం. గ్రంధి కలది కావున గ్రంథమని వ్యుత్పత్తి. గ్రంథనమనగా రచన అని అర్థం. గ్రంథనముతో కూడినది కావున గ్రంథమని కూడ వ్యుత్పత్తి చెప్పుకోవచ్చును.

మన భారతదేశమునందు మద్రాసులోని 'కన్నెమరా' గ్రంథాలయం, తంజావూరులోని 'సరస్వతీ మహలు" దక్షిణాదిలో ప్రసిద్ధమైనవి. హైదరాబాదులోని "శ్రీకృష్ణరాయాంధ్ర భాషా నిలయం" విజయవాడలోని "హనుమంతరాయ గ్రంథాయలం" రాజమండ్రిలోని "గౌతమి గ్రంథాలయం" మొదలైనవి. అమూల్యమైన అముద్రితమైన గ్రంథాలు లిఖితప్రతులు గల ప్రాచీన గ్రంథాలయాలు. ఈ గ్రంథాలయాల సరసన ఉదాహరించ దగిన గ్రంథాలయం మన పీఠికాపురమందలి ప్రాచీన గ్రంథాలయము "శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం".

గ్రంథాలయం-సరస్వతీ దేవ్యాలయమే అనే భారతీయుల భావనకనుగుణంగా "నహిజ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే" అనే చిహ్నంతో సరస్వతీదేవి విగ్రహము - గ్రంథాలయంలోకి ప్రవేశించగానే దర్శనమిస్తుంది మనకు. విజ్ఞాన జిజ్ఞాస గల పాఠకలోకానికి ఈ గ్రంథాలయంలో శృతి, స్మృతి, పురాణేతిహాస గ్రంథాలతో పాటు తాళపత్ర గ్రంథాలు కనిపిస్తాయి. భారత భాగవత రామాయణాదులు, భగవద్గీతాది సనాతన ధర్మశాస్త్రాలు దర్శనమిస్తాయి. కావ్యాలు, నాటికలు, నాటకాలు, నవలలు లెక్కకు మిక్కిలిగానే దృగ్గోచరాలు కాగలవు. ఆంధ్రాంగ్ల విజ్ఞానకోశములకీ

గ్రంథాలయం కోశాగారమే. సూర్యరాయాంధ్రాది నిఘంటువులే కాక ఆంగ్ల నిఘంటువులకిది నిలయమే. వైద్యము, సేద్యమునకు సంబంధించిన పుస్తకరాజములకీ గ్రంథాలయము గనిలాంటిది. వేయేల? అన్ని రంగాలకు సంబంధించిన విషయ సేకరణకు ఇది పొత్తముల గని. అంతేకాదు ఈ కాలపు విద్యార్థుల పోటీపరీక్షలకు తగిన సదుపాయములనందిచ్చు గొప్ప సంస్థ.

మాతృభాషాభిమాన్య గ్రేసరులు, మహోదారులును, శ్రీ పీఠికాపురాధీశ్వరులును అగు మహారాజా శ్రీ రావు వేంకట కుమార మహీపతి సూర్యారావు బహదురుగారి పేరు మీద వెలసినదీ గ్రంథాలయం. కీ॥శే॥ చెలికాని భావనరావు, శ్రీ బాదం మాధవరావు, శ్రీఆవంత్స డా॥ సోమసుందరం, డాక్టర్ కె.వెంకట్రావుమొదలగువారి సాహిత్య అకాడమీ అవార్డు శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ వదాన్యతతో, సౌజన్యంతో, పాలకవర్గముయొక్క నిరంతర కృషితో ఈ గ్రంథాలయము పరిశోధనా గ్రంథాలయంగా రూపుదిద్దుకోగలదని ఆశిద్దాం.

**శ్రీమతి P.N. వసంతాప్రసాద్, కరస్పాండెంట్**
శ్రీ ఆదర్శహైస్కూల్ – పిఠాపురం

# అక్షరాల అక్షితలు ఆశీస్సుల తేజస్సులు



శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ
శతవర్షమహోత్సవం
చెలికాని భావనరావుగారి పండిన కలల
దివ్యహర్షోత్సవం
చెలికాని భావనరావుగారి శతవర్ష మహోత్సవం
వారి పటానికి పట్టాభిషేకం గావించే
శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ
ఆనందోత్సవం

గ్రంథాలయం, భావనరావుగారుల పుట్టుక
ఒకే సంవత్సరం గావడం యాదృచ్ఛికం కాదు
యదార్థంగా కారణజన్మత్వమే
ఒకరు దేహమైతే ఒకరు ఆత్మ
ఒకటి దేవాలయమైతే ఒకరు పూజారి

ఈ మహోత్సవంలో
గ్రంథాలయం అణువణువునా
ఆనంద సరస్వతి నిశ్శబ్ద వీణాగానం
ఇక్కడి గ్రంథాల పుటలకు గంథాలను పూసే
అక్షరాల గుండెలలో
పులకరింతల పూల తొౖటిపాటు – తొక్కిసలాట
ఎందుకంటే
అక్షరాలు అక్షింతలై ఆశీస్సుల తేజస్సులై అలరారాలనీ
కాలాన్ని కవితాగానంగా మరింత ఉజ్జ్వలంగా
మరెన్ని వసంతాలైనా మహోన్నతంగా కొనసాగించాలని

శుభం భూయాత్

**మేకా మన్మథరావు**, పిఠాపురం.



## చివరిగా

శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం శతవసంతాలు పూర్తి చేసుకొని మరో శతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భాన "శతవార్షికోత్సవ ప్రత్యేక సంచిక" నందు తమ అభిప్రాయాలను, గ్రంథాలయంతో తమకున్న అనుబంధాన్ని, గ్రంథాలయంలో గల అపురూప గ్రంథాలను గూర్చి విశ్లేషణలు, శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు నిర్మాణ ప్రక్రియ, గ్రంథాలయ ఒడిదుడుకులు,అభివృద్ధిని గూర్చి రాసిన అనేక విషయాలు భావితరాలకు జ్ఞానదీపికలు.

గ్రంథాలయములో విద్యార్థులకు పోటీపరీక్షలు విభాగం ఏర్పాటు చేయడం, ఇంటర్‌నెట్ సౌకర్యము కల్పించడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, పురాతన గ్రంథాలను భద్రపరిచి, గ్రంథాలయ భవనాలను కాపాడుతూ భావితరాలకు అందివ్వడానికి శక్తివంచన లేకుండా సమిష్టి కృషి చేస్తున్నాము.

వంద సంవత్సరాల చరిత్రగల గ్రంథాలయానికి కార్యదర్శిగా కొనసాగడం, చరిత్రకు సాక్ష్యంగా నిలిచే శతవార్షికోత్సవ ప్రత్యేక సంచిక ముద్రణలో పాలుపంచుకొనే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

ప్రత్యేక సంచిక ముద్రణకు తమవంతు సహకారమందించిన పెద్దలకు, మిత్రులకు, డి.టి.పి. చేసిన శ్రీశ్రీగ్రాఫిక్స్ వారికి, ముద్రణ చేసిన డా॥ పూషాగారికి, ఇతరత్రా సహాయ సహకారములు అందించిన అందరికీ మరియు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతాభినందనలు తెలియ పరుస్తున్నాను.

అభినందనలతో......

పిఠాపురం
11-8-2015

**కొండేపూడి శంకరరావు,** కార్యదర్శి
శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం
సెల్ : 9908853086

GMR Varalakshmi Foundation

**Social Responsibility & Salient Interventions :**

GMR Vara Lakshmi Foundation, a CSR arm of GMR group has been working in 23 locations across India where their business has been executed. For the benefit of the underprivileged people, Since 2010 it has been very active in various Social development activities in 32 Project affected & 16 Project Displaced villages in Thondangi & U.K.Palli Mandals. The thrust areas are as follows:

| | |
|---|---|
| **Education** | • Working with 39 MPP/MPUP schools and 6 High Schools in a sustained way to improve quality education and improved infrastructure (flooring, ceiling, toilets, drinking water facilities etc) & enabling environment<br>• Working with 68 Anganwadis, provided value addition for quality pre-school education and scaling good nutrition and health best practices to combat IMR & MMR<br>• Facilitating computer based education through a specially designed program (KIDSMART School) in 6 villages<br>• Deployed 15 Vidhya volunteers for promotion of best education & reduction of school drop outs and so on. Also provided science labs and schools libraries |
| **Health Care** | • Running 2 clinics and 1 Mobile Medical Unit, serving about 1000 people per week.<br>• Conducting around 100 medical camps every year and specialized camps including Paediatric, Gynic, eye care, skin, etc., covering about 5000 people.<br>• About 1000 pregnant and lactating mothers supported for ensuring better infant and mother Health. Food commodities support made to HIV infected affected child cantered poor families and to aged destitute<br>• Also providing support to differently-abled through a special volunteer, through which support is being given to over 100 individuals and families. Had tie up national institute of handicapped Calcutta |
| **Empower ment & Livelihoods** | • Through 'Pratiba' Carrier Guidance & Counselling Centre, provided Coaching and support for about 500 higher education and job aspirants– eg, coaching for Polytechnic entrance, DIETCET, Spoken English and Personality development, training for VRA/VRO exams, Basic computers, DTP & Tally<br>• About 280 Youth Obtained skill training, including 250 Youth trained in Basic computer literacy course in 13 Batches<br>• 21 Women CIGs formed & provided training in Tailoring/ Hand embroidery/ Handy crafts etc benefiting around 473 women.<br>• The basic foundation course training also been dealt for the Rural BPO project and facilitating youth to get into TBSS<br>• Counselled more than 1200 youth & facilitated them to opt various jobs |
| **Community Development** | • Veterinary Services: Special focus on animal husbandry support through a specialized Veterinary Volunteer. Till date, 14000 cattle of over 930 farmers supported.<br>• Supporting 20 Youth clubs, encouraging sports like kabbadi, volleyball, cricket, etc and conducted 25 tournaments till the date |

# FACT SHEET....

## Education Sector:

- Supporting 39 MPP / MPUP schools: Distributed TOM shoes to 3086 children, work books to 2311 pupils; & encouraged National days Viz. Independence day, Republic day & children's day, teacher's day, Guru Pujosthavam etc; Attended Civil repair works/Infra structure support for 36 schools. Where proper drinking water support and toilets for the girl students are ensured. Placed 15 vidya volunteers; provided duel desks to all 39 Schools worth Rs. 50 L
- Pre-school support : Donated Play & academic material for 68 AWCs, Wall paintings and TLM support to 5 AWCs; One Balabadi also established in Ramaraopeta for migrant fisher folks
- Established school 5 libraries and 3 scientific labs ; Also organizing 15 community libraries
- Under Protsaham Scheme: Through District Administration, extended support to 45 students for their corporate education in Intermediate course (last 2 Years).
- English Grammar Books-Easy to all, Distributed to 1070 Students in 6 High schools
- Ramanujam Talent Test: Encouraging children, training them and sending them to Mandal/District level Exam. 40 such Merit children were encouraged.
- Special Programs: Disaster preparedness training provided to 65 selected high school students/ Local youth. 42 Merit students and 35 youth from Thondangi mandal provided exposure/Industrial visit to GMR VPGL, Arya Bhatta museum, Sir Arthur Cotton Barrage etc. Organized Garden party for 183 merit students from fisher folk communities
- Executed Adult literacy project for 58 rural women from Kothapakala, Avulamanda & Kotha Mulapeta villages. Established 6 kidsmart schools
- Also organizing regular tournaments and cultural programs in MPUP schools & monitoring students performance and providing desired TLM benefiting 2300 students

### HEALTH, HYGIENE AND SANITATION

- Served 45,000+ people through 2 Health clinics and covering 3800 people through MMU services (every year approx)
- 117 Anemic women were provided Health - Nutritional Care & Support during their pregnancy & post partum
- 321 supported for cataract surgeries & 624 with spectacles & addressed their refractive/vision errors
- 83 physically challenged people were supported with necessary Aids and appliances
- World Breast Feeding Week & National Nutrition Week celebrations reached for (in 65 AWCs) more than 3000 beneficiaries with regular IYCF & Birth preparedness interventions in association with ICDS & health departments
- As part of Balintha Darshani Program Total 356 houses of new born babies were visited, around 1200 people were imparted key messages about neonatal care and new born kits were distributed to all new born babies. Reached 1000 antenatal mothers and 1000 babies through community sreemanthalu and annaprasans

- Provided food commodity support to 80 HIV infected and affected child centered families and 80 old aged destitute. Taken up 3 blood donation camp drives
- Supported for construction of Individual sanitary latrines (40 Nos) and provided garbage pits for 40 schools; promoting personal hygiene awareness camps for adolescent girls -500 Nos.
- Supported local ICDS / PHCs during national leprosy weeks, family planning campaigns, administering nutritional protocols, and providing technical update trainings.

**EMPOWERMENT AND LIVELIHOODS**

- Prathiba: Coaching provided for – A) 62 students for Polytechnic course, 53 for DIETCET & 28 Job aspirants with Spoken English and Personality development program by ‘Speaking Tree Skills’ Hyderabad. 53 candidates also received training for VRA/VRO exams B) 73 Youth got trained in varied Vocational Trainings in Pratiba and other Institutes (NIRED, ABIRED, CELL-HYD etc) C) 250 Youth trained in Basic computer literacy course in 13 Batches
- 21 Women CIGs formed & provided training in Tailoring/ Hand embroidery/ Handy crafts etc.. Benefiting around 373 women.
- Rural BPO Initiatives: 20 youth were already placed and expecting 250 more Youth to be absorbed very soon to TATA business support services project, where VF is training them to equip the desired skills & over personality development and client relationship management
- Had tie up with National Jute board and Apparel Training & Designing centre (Ministry of Textiles-Fashion Technology - SMART Program) and running one ATD centre in R&R colony with provision of 25 seats in each batch supporting for job employability

**COMMUNITY DEVELOPMENT INITIATIVES:**

- 41 veterinary camps organized in association with Veterinary Dept benefitting 1748 farmers and taken care of 10603 cattle in 23 village hamlets.
- Facilitated NSS camp for “Ideal Engineering College students (60Nos.) for 7 days at Konapapapeta. (since last 2 years)
- Supported Mega Cricket / Shuttle / kabaddi and volleyball tournaments in Various villages involving more than 40 teams in certain occasions
- Provided Physical fitness program and fitness equipment through NYK Kakinada for 30 youth
- Organized World Environment and Earth day Celebrations, & plantation events in Schools.
- Organized Sankranthi Celebrations and Women’s day Celebrations reaching more than 3000 & so on (every year) as part of community engagement and promotion of local ethos
- Has close tie ups with several NGOs / Technical agencies /EGREE / University – professional body networks, AP Skill development corporation network and facilitating various community driven programs.

## Financial implications since April 2010 to March 2015 :

| Expenses for various community interventions | Amount In Rs. |
|---|---|
| FY 2014-15 | 8,301,249 |
| FY 2013-14 | 8,739,081 |
| FY 2012-13 | 9,990,949 |
| FY 2011-12 | 10,402,645 |
| FY 2010-11 | 943,121 |
| **Total expenses in last 5 Years** | **38,377,045** |

GMR Varalakshmi foundation has incurred about Rs. 3.8 Cr for various social development and welfare interventions in Kakinada Special investment region for last 5 years and won the hearts of most vulnerable and project affected communities. Also coordinating with several Govt. departments and Panchayat raj representatives for accessing better service delivery

**Photo Gallary**





శతదినోత్సవ శుభాకాంక్షలతో




**శతవర్షములతో నవనవలాడుతున్న**

**నా సూర్యరాయవిద్యానంద గ్రంథాలయము**

**నీకివే నా నమస్కారములు**

**పాలకమండలికి నా శుభాకాంక్షలు**



ఇట్లు :

మిత్రుడు, నిత్యవిద్యార్థి, భాషాభిమాని

**పత్రిరామకృష్ణ**

---

శుభమస్తు! శుభమస్తు!! శుభమస్తు!!!



శతదినోత్సవ శుభాకాంక్షలతో

శతసంవత్సర కాలము నవజీవనముగా ఉండి

భాషావాఙ్మయానికి నిలయమైన నా

**సూర్యరాయవిద్యానంద గ్రంథాలయమునకు**

నా నమస్కృతులు



భవదీయుడు

గ్రంథాలయ నిత్యపాఠకుడు పిఠాపుర ప్రజల సుపరిచితుడు

**పోలిశెట్టి నాగేశ్వరరావు కాపు**

పల్లపు వీధి, పిఠాపురం, సెల్ : 9700082965

శతవర్షముల

సూర్యరాయవిద

నకివే నా

పాలకమండ


శతదినోత్సవ శుభాకాంక్షలతో

**A RIGHT SCHOOL FOR A BRIGHT FUTURE**

# డా॥ ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్

(ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)

**ఇంగ్లీషు మీడియం నర్సరీ నుండి 10వ తరగతి**

ఫోన్ : 08869 - 255386, సెల్ : 9848614805

డా॥ ఉమర్ ఆలీషా నిలయం వెనుక, వస్తాద్ వీధి, పిఠాపురం



స్థాపితం : 1969 శతదినోత్సవ శుభాకాంక్షలతో రిజిష్టర్డ్ 1970

"బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము"

# తబిత ఐడియల్

## ఇంగ్లీష్ తెలుగుమీడియం హైస్కూల్

ప్రభుత్వం వారిచే గుర్తింపు పొందిన సంస్థ

**సీతయ్యగారి తోట, పిఠాపురం, ఫోన్ : 251669**

- గత 46 సం॥లుగా నడుపబడుతున్న ఏకైక సంస్థ
- L.K.G.నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన
- సుదీర్ఘబోధనానుభవం, ఉన్నతవిద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులచే బోధన
- పాఠశాలలోనే విద్యార్థులకు స్టడీ అవర్స్
- మానసిక ఒత్తిడి లేని బోధన

"Train up a Child in the way he should go"

యం.ఎస్. ఆనంద్‌పాల్,
ప్రిన్సిపాల్

శతవర్షములతో సేవసేవలందుతున్న శ్రీ

సూర్యరాయవిద్యానంద గ్రంథాలయము

నకివే నా నమస్కారములు


పాలకమండలికి నా శుభాకాంక్షలు


శతదినోత్సవ శుభాకాంక్షలతో

పురాతన గ్రంథాలయం

శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం

శ్రీశ్రీ గ్రాఫిక్స్ & జెరాక్స్



పాతబస్టాండ్ వద్ద, పిఠాపురం.

ప్రొ॥ వేణుం శ్రీనివాసరావు, చంద్రవంశీ, సెల్ : 98661 48957




శతదినోత్సవ శుభాకాంక్షలతో

KNOWLEDGE IS POWER







BHARAT


HIGH SCHOOL

(English Medium)

Recognised by Govt. of A.P.

PITHAPURAM - 533 450 (A.P)

Ph : 08869 - 250580




Printed by Abhisarika Press :